

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 24 | ఆగస్టు | 2025 | పేజీలు : 22


## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే

# సహించేది లేదు



విభేదాలతో విద్యార్థులపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

అర్బన్ రెసిడెన్షియల్ ను దర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ

జిల్లా ప్రధాన ఆస్పత్రిలో విద్యార్థులకు పరామర్శ

నలుగురిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్

క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశం

3 లో



## జనహిత పాదయాత్రలో అందరూ

# భాగస్వాములు కావాలి

చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లాలనే జనహిత పాదయాత్ర

మంత్రులు అడ్లూరి లక్ష్మన్, సీతక్క

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 23, మేజర్ న్యూస్...

ఈనెల 25, 26 తేదిలలో టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేపట్టిన జనహిత పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలని షెడ్యూల్ , కులాల అభివృద్ధి , వికలాంగుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, స్త్రీ , శిశు , సంక్షేమ , పంచాయతి రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కలు అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో సమీక్ష మిగతా 2లో..

## ఏసీబీ వలలో

# డోర్నకల్ సిఐ రాజేష్



2 లో



4 లో

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

పండుగలను భక్తి భావంతో నిర్వహించుకోవాలి: వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

హనుమకొండ, వరంగల్, జనగామ, జిల్లాల కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో, సమన్వయ సమావేశం

## సూర్య కథనానికి స్పందన

మంచ్యా తండా ఎంపి పి ఎస్ ను సందర్శించిన

డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



2 లో







# జనహిత పాదయాత్రలో అందరూ భాగస్వాములు కావాలి



మొదటి పేజీ తరువాయి..

సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్కలు హాజరైనారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు నిర్వహిస్తున్న పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి ఫలాలు అందరికి వివరించే విధంగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే , జిల్లా కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుల నేతృత్వంలో పాదయాత్ర జరుగుతుందని పేర్కొన్నా రు. ఆయా జిల్లాల అధ్యక్షులు వారి నేతృత్వంలో పాదయాత్ర ను విజ యవంతం చేసేలా సన్నద్ధం కావాలని పిలుపు నిచ్చారు. గడిచిన 20 నెల ల్లో భారత దేశంలోనే ఏ ప్రభుత్వం చేపట్టలేని అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సవివరంగా యాత్ర ద్వారా ప్రజలకు వివరిస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ చేపడుతున్న కార్యక్రమాలు, ఆలోచన విధానాలను ప్రజలకు వివరించే దిశగా సాగాలని, ప్రజలకు మరింత చేరువ అయ్యేందుకు పాదయాత్ర దోహదపడుతుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో వచ్చాక అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లుతుందని, ఇక పై అభివృద్ది తో పాటు పార్టీ బలోపేతం , కార్యకర్తలు, అభివృద్ధి, పదవుల విషయంలో మరింత చురుకుగా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నూరు శాతం విజయం సాధించి తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా భద్రకాళి అమ్మ వారి అశీస్సులతో ఉమ్మడి జిల్లా నేతలు ఐకమత్యం తో సమన్వయంగా పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. సమావేశానికి ముందు శుక్రవారం సాయంత్రం పరమపదించిన వామపక్ష సిపిఐ నేత సురవరం సుధాకర్ రెడ్డి కి మౌనం వహిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. సమావేశంలో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షు రాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, లక్ష్మణ్ నాయక్, ఎమ్మెల్యేలు కేఆర్ నాగరాజు, రాజ్ ఠాకూర్, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, చిట్ల సత్యనారాయణ, నమిండ్ల శ్రీనివాస్, ధర్మారావు, ఈవి శ్రీనివాస్, ధర్మారావు, బొద్ది రెడ్డి ప్రభాకర్ రెడ్డి, అయిత ప్రకాశ్, పైడాకుల అశోక్, మేయర్ గుండు సుధారాణి, జిల్ల గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో డోర్నకల్ సిఐ రాజేష్



డోర్నకల్ ఆగష్టు23: మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా పరిధిలోని డోర్నకల్ లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు.ఓ అక్రమ కేసుల్లో స్టేషన్ బెయిల్ మంజూరు చేసేందుకు డోర్నకల్ సిఐ రాజేష్ నాయక్ అక్రమ వ్యాపారి వద్ద నుంచి 50 వేలు డిమాండ్ చేసినట్లు సదరు వ్యాపారి 30 వేలు ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం.ఆ వ్యాపారి సిఐ రాజేష్ కు 30వేలు ఇస్తుండగా సిఐ నివాసంలో ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.ఈ దాడుల్లో సిఐ రాజేష్ నాయక్ తో పాటు కానిస్టేబుల్ రవి ఉన్నట్లు సమాచారం

## సూర్య కథనానికి స్పందన

### మంచ్యా తండా ఎంపి పి ఎస్ ను సందర్శించిన డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



మరిపెడ, ఆగస్ట్ 23,మేజర్ న్యూస్ (సూర్య):శుక్రవారం సూర్య దినపత్రిక లో ప్రచురితమైన ఆ బడి కి దారేది.కథనానికి విశేష స్పందన లభించింది.ఈ మేరకు శనివారం మంచ్యా తండా ఎంపి పి ఎస్ పాఠశాలను డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్



సందర్శించారు .ఈ సందర్భంగా పాఠశాలలో దాదాపు 22 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.పొలం గట్టే విద్యార్థులకు దారి వుండడం తో వర్షం వస్తే పిల్లలు కింద పడిపోయే ప్రమాదం ఉందని స్థానిక రైతులతో మాట్లాడగా 4 ఫీట్ల రోడ్డును ఇవ్వాలని కోరగా రైతులు అంగీకరించారని వివేక్ తెలిపారు.అనంతరం రోడ్డు మంజూరు చేయించాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి ఈ ఓ రవీందర్ రెడ్డి తో వివేక్ మాట్లాడగా తక్షణమే స్పందించి కలెక్టర్ తో మాట్లాడి కచ్చితంగా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుర్ర వీరభద్రం, రాష్ట్ర ప్రధానకార్యక్రమంలో సంఘం కార్యదర్శి కెలోత్ సాయికుమార్, రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్, కోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్, డాక్టర్ వివేక్ వ్యక్తిగత సహాయకుడు శివ వర్మ, డిఎస్ఎఫ్ఐ నేతలు రమేష్,ఎర్ర నితీష్, లేవి జియాన్ చరణ్,మురళి,విష్ణు,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ**

**జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె ఇతర అధికారులు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 23 మేజర్ న్యూస్: క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించి జిల్లాకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు తేవాలని శాసన సభ్యులు





గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా. జిల్లా యువజన క్రీడల శాఖఆధ్వర్యంలోజిల్లా కేంద్రంలోని ఆచార్య జయశంకర్ సార్ విగ్రహం నుండి అంబేడ్కర్ స్టేడియం వరకు ఏర్పాటు చేసిన క్రీడా దినోత్సవ రన్ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించి జెండా ఊపి క్రీడా రన్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ క్రీడా యూనివర్సిటీతో పాటు జిల్లా కేంద్రాలలో క్రీడామైదానాలను ఏర్పాటు చేస్తూ క్రీడలకు ప్రాధాన్యత నిస్తుందని అన్నారు.ప్రభుత్వం విద్యతో పాటు సమాంతరంగా క్రీడలకు అత్యన్త ప్రాధాన్యత కల్పిస్తూ క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో అన్ని జిల్లా కేంద్రాలలో క్రీడా మైదానాల ఏర్పాటు మొదలు పెట్టడం జరిగిందని యువత మత్తు పదార్థాలకు ఇతర వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల్లో పాల్గొని ప్రతిభ కనబరచాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, వివిధ శాఖల అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదు



**విభేదాలతో విద్యార్థులపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**అర్బన్ రెసిడెన్షియల్ ను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ**

**జిల్లా ప్రధాన ఆస్పత్రిలో విద్యార్థులకు పరామర్శ**

**నలుగురిని సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్**

**క్రిమినల్ కేసుల నమోదుకు ఆదేశం**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 23 మేజర్ న్యూస్: పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం జిల్లా అర్బన్ రెసిడెన్షియల్ ను జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి ప్రెసిడెన్షియల్ నిర్వహణకు సంబంధించిన విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ ఎదుర్కొంటున్న పరిస్థితులను ఎమ్మెల్యే కలెక్టర్ ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుడు రాజేందర్ మంచినీటిలో మోనో క్రోటోపాస్ పురుగుల మందు కలిపారనిఆనీటిని త్రాగి విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని ముగ్గురు ఉపాధ్యాయులు మధ్య గొడవలే ఇందుకు కారణమని పురుగుల మందు కలుపుతుంటే చూసిన విద్యార్థులను విషయం బయటికి చెప్పొద్దని బెదిరించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. బెదిరించిన ఉపాధ్యాయుడు ఎవరికి అనుమానం రాకుండా అస్వస్థత గురైన విద్యార్థులతో పాటు తాను ఆసుపత్రిలో చేరడం అన్నారు పిల్లలపై ప్రయోగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు,సూర్య ప్రకాష్,వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం కలుషిత మంచినీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలో జిల్లా ప్రధాన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలెక్టర్ ఎస్పీలు పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ .మంచినీటిలో పురుగుల మందు కలిపిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు వేణు, సూర్య ప్రకాష్, వంట మనిషి రాజేశ్వరి ని తక్షణమే సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.ఇలాంటి ఘటనలకు పాల్పడితే ఉద్యోగం నుండి తొలగించడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేసి రిమాండ్ చేస్తామని,హెచ్చరించారు.ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ అంతర్గత విబేధాలతో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రతి హాస్టల్ ను ప్రత్యేక అధికారులు, పోలీస్ సిబ్బంది తనిఖీలు చేసి విద్యార్థులతో ముకాముఖి కావాలని, వారి సమస్యలను తెలుసుకుని చర్యలు తీసుకుంటామని తెలిపారు.అస్వస్థతకు గురైన విద్యార్థులకు ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు.అనంతరం ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు.24 గంటలు నిరంతరాయ వైద్య సేవలు అందించాలని, వైద్యుల పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే వైద్యాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా బోధనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి**

**ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, సంక్షేమ , సాధికారత శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్**

**హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లతో మంత్రి లక్ష్మణ్ కుమార్ సమీక్షా సమావేశం**

**సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు**



హనుమకొండ సూర్యప్రతినిధి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ సంక్షేమ, సాధికారత శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారంహనుమకొండ జిల్లా పర్యటన నిమిత్తం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాల అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, వికలాంగులు, సీనియర్ సిటిజన్లు, ట్రాన్స్జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వెనుకబడిన



తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హనుమకొండ, వరంగల్ జిల్లాలలో ఉన్న సంక్షేమ, ఆశ్రమ గురుకుల పాఠశాలల వివరాలు అడిగి తెలుసుకున్నారు. హనుమకొండ వరంగల్ జిల్లాలో ఉన్న సాంఘిక, గిరిజన, మైనారిటీ సంక్షేమ శాఖల గురుకుల పాఠశాలలు కళాశాలలు గురించిన వివరాలను జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద మంత్రికి వివరించారు. అనంతరం రాష్ట్ర మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతిలో జరుగుతున్న లోపాలను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షణ చేసి సరి చేయాలని కలెక్టర్లకు తెలిపారు. ప్రతి గురుకుల ఆశ్రమ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదులు పెట్టె క్రమం తప్పకుండా పరిశీలించాలని, ఫిర్యాదుల బాక్సులో వస్తున్న ఫిర్యాదులు వాటికి గల కారణాలను వెంటనే తెలుసుకొని పరిష్కార మార్గాలను చూడాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల, ఆశ్రమ పాఠశాలల అభివృద్ధితో పాటు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి మెరుగైన ఫలితాలు అందించాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో వరంగల్ పశ్చిమ వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్ వివిధ గురుకులాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# శ్వేతార్క లో బోనం ఎత్తిన భక్తులు

**గణపతి ఉత్సవాలు వైభవంగా మూడోరోజు**

వరంగల్ లీగల్: ఆగస్టు 23: మేజర్ న్యూస్ (సూర్య)స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మూడవరోజు దేవాలయంలో భక్తులు బోనం ఎత్తి వేడుకను వైభవంగా నిర్వహించారు. భక్తులు సుజాత, సులోచన, సరోజ, ఉమాదేవి, సునీత, తుమ్మ శ్రీనివాస్, శ్యాంసుందర్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలి

**పండుగలను భక్తి భావంతో నిర్వహించుకోవాలి**

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల, కలెక్టర్లు, జీడబ్ల్యూఎంసి కమిషనర్, ఇతర ఉన్నతాధికారులతో, సమన్వయ సమావేశం**




హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య: ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సమావేశ మందిరంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల కలెక్టర్లు, జి డబ్ల్యు ఎం సి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ, హిందూ ధర్మ పరిషత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు పోటీ తత్వంతో కాకుండా భక్తి భావంతో నిర్వహించాలని తెలిపారు. గణేష్ మండపాలకు విద్యుత్ శాఖ నుండి అనుమతులు తీసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా గణేష్ మండళ్ల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ పోర్టల్ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. వాతావరణం కలుషితం కాకుండా ఉండేందుకు మట్టి వినాయకులు ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలని, నవరాత్రి ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునేలా ఏర్పాట్లను చేసుకోవాలని ఉత్సవ కమిటీ నిర్వాహకులను కోరారు. గత ఉత్సవాలు అనుభవాలు దృష్టిలో ఉంచుకొని ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉత్సవాలను భక్తి భావంతో నిర్వహించుకునే విధంగా ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారితో సహకరించాలని కోరారు. గతంలో ఏర్పాటు చేసిన ఉత్సవ మండపాలకు ఎటువంటి అంతరాయం కలిగించకూడదని అదేవిధంగా ఏర్పాటు చేయడం మండపాలు భూతగాదాలు, వివాదమయ్యే ప్రదేశాలలో అనుమతులు ఇవ్వకూడదని పోలీసులకు సూచించారు. డీజే సౌండ్ సిస్టం అనుమతించకూడదని, మండళ్ల ఏర్పాటు చేసిన చోట్ల, సౌండ్ సిస్టం, నిమజ్జన సమయంలో భక్తి భావనతో కూడిన పాటలను మాత్రమే వేసే విధంగా చూడాలని కోరారు. గణేష్ నిమజ్జనం, మిలాద్ – ఉన్ –నబి ఒకే రోజు రావడం వలన ఎటువంటి మతసామరస్య దెబ్బతినకుండా ఉండేవిధంగా ముస్లిం సోదరులు సహకరించాలని కోరారు. ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా ఉత్సవాల నిర్వహించుకోవాలని తెలిపారు. నిమజ్జనోత్సవం అప్పుడు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, బారికేడ్ల ను ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన చర్యలను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరు స్నేహ శబరీష్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా పరిధిలో 12 నిమజ్జన ప్రదేశాలలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను అధికారులు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని పారిశుధ్యం మండపాల వద్ద, నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్తు ఏర్పాటు, క్రేన్లు ఎటువంటి దుర్ఘటనకర సంఘటన ల జరగకుండా ఉండేందుకు గాను ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా భారీకేడ్ల ఏర్పాటు, మత్స్య శాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ శాఖల అధికారులను సమన్వయం చేస్తూ ప్రశాంత వాతావరణంలో పండుగను నిర్వహించుకునేలా కృషి చేస్తామన్నారు. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 35 వరకు చెరువులు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయని అన్నారు. పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల సమన్వయంతో ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేలా కృషి చేస్తామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని గణేష్ నిమజ్జన ప్రదేశంలో ముఖ్యంగా చిన్న వడ్డేపల్లి, పద్మాక్షి టెంపుల్ , వరంగల్ జిల్లా పరిధిలో 15, హనుమకొండ జిల్లా పరిధిలో 12, నిమజ్జన ప్రదేశాలలో వివిధ పనులు నిర్వహణకు గాను 18 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగిందని, మూడు విడతల శానిటేషన్ తాగునీటి సౌకర్యం చెరువులో గుర్రపు డెక్కలను తొలగించడం సిబ్బందికి భోజన సౌకర్యం ఏర్పాటు, హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయడం విగ్రహాల నిమజ్జనానికి ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు క్రేన్లను తగినంత ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ ,జనగామ జిల్లాల ఆదనపు కలెక్టర్లు, డీసీపీలు, ఏసీపీలు, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ జాతీయ పురస్కారాలకు

# దరఖాస్తుల ఆహ్వానం



హనుమకొండ , ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య: శ్రీ విరాట్ విశ్వకర్మ విజ్ఞాన ఆధ్యాత్మిక ధార్మిక కళా పరిషత్ జాతీయ సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ, తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ లో నిర్వహించే శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలో కృషిచేసిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కార్యక్రమ నిర్వహణ కమిటీ సలహాదారులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,సలహాదారులు డాక్టర్ వలబోజు మోహన్ రావు,తుమ్మనపల్లి పూర్ణచందర్,కో చైర్మన్ అద్దంకి నాగరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం సెప్టెంబర్ 21న హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9640771008 నెంబర్ లో సంప్రదించలన్నారు.

# ప్రతీ ఒక్కరు క్రీడల్లో భాగస్వామ్యం కావాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య: గ్రామీణ ప్రాంతాల యువత కు, మహిళ లకు క్రీడలో ఆసక్తిని పెంచే లక్ష్యంగా ఈషా ఫౌండేషన్ గ్రామోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామోత్సవం కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో క్రీడా స్ఫూర్తి ని నింపేందుకు అలాగే యువత, మహిళల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి, వారి జీవన విధానంలో మార్పు తీసుకు రావడానికి మంచి ప్రయత్నమన్నారు .ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న వాలీబాల్, త్రో బాల్ క్రీడా పోటీలలో గ్రామీణ ప్రాంతాలోని మహిళలు, యువత పాల్గొని జిల్లా స్థాయిలో గెలిచి ఆ తర్వాత జాతీయస్థాయిలో కూడా గెలిచి మన జిల్లా పేరు నిలబెట్టాలన్నారు. పోటీలలో గ్రామీణ ప్రాంతాల నుండి 41 వాలీబాల్ జట్లు,20 త్రో బాల్ జట్లు, సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి బి వెంకట రెడ్డి, ఇంటర్నేషనల్ పారా త్రోబాల్ ప్లేయర్ కృష్ణవేణి, ఈషా ఫౌండేషన్ నుండి స్వామి , వ్యాయామ ఉపాధ్యాయులు, ఈశా ఫౌండేషన్ నుండి వాలెంటర్స్ పాల్గొన్నారు.





# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర



**గ్రామ గ్రామానికి సిసి రోడ్లు మంజూరు**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం**

**ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క**





ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 23 (మేజర్ న్యూస్): మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని, అన్ని గ్రామాలలో నూతనంగా సీసీ రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, రానున్న రోజులలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలంలో బండరుపల్లి ఎస్సీ కాలనీ ప్రాంతంలో అంతర్గత సిసి రోడ్లు (06 వర్క్స్)29 లక్షలతో, జాకరం ఎస్సీ ప్రాంతాలలో అంతర్గత సిసి రోడ్లు కాలువలు (11 పనులు) 58 లక్షల 50 వేలు, రూపాయలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క , జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో కలిసి శంకుస్థాపన, ప్రభుత్వ మెడికల్ కాలేజీ విద్యార్థుల కొరకు 30 లక్షల విలువ గల కొత్త మినీ బస్సు ప్రారంభోత్సవం చేశారు.

అనంతరం మల్లంపల్లి మండలం లోని శ్రీనగర్ కొత్త గ్రామ పంచాయతీ భవనం శ్రీనగర్ 20 లక్షలు, శ్రీనగర్ లో సోక్ పిట్ 92 వేలు, మల్లం పల్లి ఏస్సీ ప్రాంతంలో, సి/ఓ అంతర్గత సిసి రోడ్లు (12 పనులు) 61 లక్షలు, మహమ్మద్ గౌస్ పల్లి గ్రామంలో రోడ్లు, ఎస్సీ ప్రాంతాలలో కాలువలు 60 లక్షల 50వేలు, రూపాయలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు పనులను, శంకుస్థాపన, 10 లక్షలతో నిర్మించిన స్లాబ్ డ్రైనేజ్ కల్వర్టు, మల్లంపల్లిలో 15 లక్షలతో నిర్మించిన విలేజ్ హాట్ (వెజిటబుల్ మార్కెట్) మంత్రి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అంతర్గత రోడ్లను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రధాన రహదారులను విస్తరణ పరచడం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్రంలోని ఇండ్లు లేని నిరుపేదలందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, ఇండ్లు మంజూరు కానీ నిరుపేదలు ఎవరు ఆందోళన కింద వద్దని తెలిపారు. ప్రతి మహిళ మహిళా సంఘాల గ్రూపులో చేరి వడ్డీ లేని రుణాలను పొందడమే కాకుండా బ్యాంకుల ద్వారా రుణాలు పొంది పలు వ్యాపారాలు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగవచ్చని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చెందని ప్రాంతాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి రోడ్లు వేయడం, రోడ్లు విస్తరణ పనులు చేపట్టడం ముఖ్యమంత్రి ఆదేశాలతో జరుగుతున్నాయని తెలిపారు. తాము ఇచ్చిన హామీ మేరకు మల్లంపల్లి గ్రామాన్ని జేడి మల్లంపల్లిగా మండలంగా ఏర్పాటు చేశామని అన్నారు. తాము అధికారికంగా ఆమోదం పొంది ఇచ్చిన హామీలను చూపిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. ఈ సందర్భంగా 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను మంత్రి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, పంచాయతీరాజ్ ఈఈ అజయ్, డిఆర్డిఓ శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవు

**విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 23 మేజర్ న్యూస్: విద్యార్థులను ఇబ్బంది పెడితే సహించేది లేదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. శనివారం క్యాంపు కార్యాలయం నుండి సంక్షేమ వసతి గృహాల్లో ఆహారం, తాగునీటి నాణ్యత, సౌకర్యాలు కల్పన తదితర అంశాలపై క్లస్టర్ అధికారులు, హాస్టల్ పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, కెజిబివి సంక్షేమ అధికారులు, జిల్లా కో ఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్ లు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లతో వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్. మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి నాణ్యమైన భోజనం, విద్యను అందిస్తుంటే కొంత మంది ఉపాధ్యాయులు, సిబ్బంది సమన్వయ లోపం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ముందు హెచ్చరికలు ఉండవని, సస్పెండ్ చేయడమే ఉంటుందని, నిర్లక్ష్యం సహించేది లేదని స్పష్టం చేశారు. సంక్షేమ హాస్టళ్లలో ఉండి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన భోజనం, విద్యాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో నూతన ఆహార మెనూను సైతం విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. వసతి గృహాల్లో ఆహారం, సౌకర్యాలు కల్పన పర్యవేక్షణకు ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించామని, సోమవారం నుండి క్లస్టర్, పోలీస్ అధికా రులు ప్రతి హాస్టల్ తనిఖీ చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులను ఇబ్బందు లకు గురిచేస్తే సస్పెండ్ చేసేందుకు వెనుకాడబోమని విధుల నుండి తొలగిం చడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లి తండ్రులకు దూరంగా హాస్టళ్లలో ఉంటూ విద్యార్థులు చదువుకుంటున్నారని వారిని జాగ్రత్తగా చూడాల్సిన బాధ్యత మనపై ఉందని తెలిపారు. పర్యవేక్షణకు నియమించిన క్లస్టర్, ప్రత్యేక, పోలీసు అధికారులు సంయుక్తం గా ప్రతి సంక్షేమ పాఠశాలల్లో సౌకర్యాలు కల్పన, వంటగది, సామాన్లు భద్ర పరచే స్టోర్ రూము, కూరగాయలు, పాలు, ఇతర సామాగ్రిని నిశితంగా పరిశీలించాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడి ఎప్పటికప్పుడు వారి సమస్యలు తెలుసుకోవాలని ఏదైనా సమస్య ఉంటే ఉపాధ్యాయులతో మాట్లాడి సమన్వయ లోపాలను గుర్తించాలని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు స్నేహ పూరిత వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మధ్యాహ్న భోజనం పరిశీలిం



చాలనీమండల విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేయాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఎక్క డైనా ఇబ్బందులు పడే అర్బన్ రెసిడెన్షియల్, కెజిబివి కొరికిషాల ఘటనలు పునరావృతం అయితే కఠిన చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, డిఈఓ రాజేందర్, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, అన్ని సంక్షేమ హాస్టళ్ల ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల సంక్షేమ శాఖల అధికారులు, కో ఆర్డినేటర్లు, ప్రధానోపాధ్యా యులు, ఎస్ వో లు, వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

---

**హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బీయాబాని దర్గాను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్**



కాజీపేట ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలం దర్గా కాజీపేటలో ఉర్స్-ఇ-షరీఫ్ హజరత్ సయ్యద్ షా అబ్జల్ బియాబానీ ఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ఆడూరి లక్ష్మణ్ కుమార్, స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి దర్గాను సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా పీఠాధిపతి ఖుస్రు పాషా వారిని పూల గుచ్చాతో స్వాగతించి వారిని ఉత్సవ సన్నిధిలోకి తీసుకువెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహింప చేశారు.

# క్రీడలతో ఉజ్వాల భవిష్యత్తు

**విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి**

**అథ్లెటిక్స్ లో ప్రతిభ కనబరిచిన గురుకుల విద్యార్థులను**

**అభినదించిన ప్రిన్సిపాల్ సురేష్ కుమార్**

వరంగల్ ఆగస్ట్ 23 మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు వుంటుందని ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ అన్నారు.వరంగల్ ,హనుమకొండ జిల్లా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ ఆధ్వర్యంలో శుక్రవారం హనుమకొండ జె.యన్.యస్. స్టేడియంలో లో అండర్ 8,10,12,14,16,18,20 బాలుర,బాలిక లకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. అందులో భాగంగా మహాత్మ జ్యోతిభాపూలే పాఠశాల ,కళాశాల సంగెం బాలుర విద్యార్థులు అథ్లెటిక్స్ లో 10 గోల్ మెడల్స్ ,12 సిల్వర్ మెడల్ ,11 కాంస్య పతకం సాధించారు.అండర్ 16 లో పతకాలు విద్యార్థులు గణేష్ ,సాయి కుమార్,వరుణ్ కుమార్,తరుణ్,అండర్ 18 లో పతకాలు సాధించిన విద్యార్థులు విద్యకర్,అరవింద్,రిషి, అఖిల్,అభినయ్, చరణ్,శివ చరణ్,రవి,భానుప్రసాద్, అండర్ 20 లో పతకాలు సాధించిన విద్యార్థులు చరణ్,డేవిడ్ ,కమలాకర్ ఉన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొడకండ్ల సురేష్ కుమార్ మాట్లాడుతూ నేటి సమాజంలో పిల్లలు కేవలం చదువుపై మాత్రమే దృష్టి సారిస్తున్నారని,దానివల్ల మానసిక ప్రశాంతత ఉండడం లేదన్నారు. ఆటలతో శారీరక దృఢత్వం,మానసిక ఉల్లాసం



కలుగుతుందన్నారు.ఉన్నత స్థాయి చదువుల కోసం కృషి చేస్తున్న విద్యార్థులకు స్పోరట్స్ కోటా కింద అడ్మిషన్లు లభిస్తాయని,క్రీడలు శారీరక ఆరోగ్యం విషయంలో ఎంతగానో ఉపయోగ పడతాయని,దేహ దారుఢ్యం కూడా పెంపొందుతుందని అన్నారు.అనంతరం అథ్లెటిక్స్ పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎ.టి.పి. సృజన, స్వేత, వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీకాంత్ ,శ్రీనాధ్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు తదితరులు పాల్గొన్నారు.



శని అమావాస్య సందర్భంగా

# గ్రామదేవతలకు పూజలు



గణపురం ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య :కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రావణమాసం చివరి రోజు శని అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్లు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్, తాంబత్తుల ప్రభాకర్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టిన పి.వెంకటేశ్వర్లు




స్టేషన్ ఘనపూర్, ఆగస్టు23,మేజర్ న్యూస్(సూర్య):ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఉపాధ్యాయ పదోన్నతులలో భాగంగా జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పెనుమాటి వెంకటేశ్వర్లు శనివారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు నూతన హెచ్ ఎం ను శాలువాతో సన్మానించి,మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ సంద ర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి నిరంతరం పాటుపడుతానని, విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయులందరినీ సమన్వయపరుస్తూ ముందుకు వెళ్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రుద్రమదేవి, రవీంద్ర,డి. శ్రీనివాస్,ఎం. శ్రీనివాస్, మురళి, పీఆర్టియు మండల అధ్యక్షుడు పి.డి.గీరెడ్డి ప్రమోద్ రెడ్డి,సలావుద్దీన్ ,కృపమ్మ, సోమేశ్వరి ,రవి ,సువర్ణరాణి,జగదీశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి సీతక్క

**ఎన్నికల సమయంలో ఏటూరు నాగారం మైనారిటీ ముస్లింలకు**

**కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేయిస్తనన్న మంత్రి**

**ఇచ్చిన మాట ప్రకారం ఒక కోటి యాభై లక్షల రూపాయల తో**

**మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను మంజూరి చేసిన మంత్రి సీతక్క**

**హర్షం వ్యక్తం చేసిన ముస్లిం కమిటీ,పెద్దలు ,గ్రామస్తులు**



ఏటూరునాగారం. ఆగష్టు 23.మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లోని ముస్లిం మైనా రిటీ లకు ఒక కోటీ యాభై లక్షల రూపా యల తో మైనారిటీ కమ్యూనిటీ హాల్ ను పంచాయతీ రాజ్ శాఖ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మంజూరి చేశారు.దీంతో ముస్లిం సోదరులు ,జామ మసీదు కమిటీ స్వీట్లు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏటూరు నాగారం జామ మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్.అఫ్జల్ పాషా మాట్లాడుతూ..మంత్రి సీతక్క.ములుగు జిల్లా ను అభివృద్ధి పథంలో



నడిపిస్తోందని, ఏటూరు నాగారం లో మైనారిటీ కమ్యూనిటీ హాల్ కు కోటి యాభై లక్షల రూపాయలు మంజూరి చేసిందని సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ వారికి ముస్లిం సోదరులందరూ సీతక్క ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అఫ్జల్ పాషా అన్నారు.గతంలో సీతక్క ఏటూర్ నాగారం ఈద్గా వద్ద 5 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను చేయించారని,గతంలో చిన్నబోయిన పల్లి వద్ద మసీదుకు గోడ నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు మంజూరి చేయించారని ముస్లిం సోదరులందరూ సీతక్క కు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినట్లు అఫ్జల్ తెలిపారు.ఈ కార్యక్రమంలోజామా మసీదు కమిటీ ప్రధాన కార్యదర్శి ఆరిఫ్,ఉపాధ్యక్షుడు రజాక్ కోశాధికారి సుజాయుద్దీన్ సర్కార్ ముస్లిం పెద్దలు ఖాజా, వాజిద్,చాంద్, ఖలీల్, గీయ,మహమ్మద్ సలీంఖాన్, మహమ్మద్, అయూబ్.ఖాన్, మహమ్మద్ వలి, మహమ్మద్ సులేమాన్, మహమ్మద్ అబ్దుల్లా, మహమ్మద్ రిజ్వాన్, మహమ్మద్ గౌస్, సయ్యద్ అన్వర్, మహమ్మద్ సద్దాం, ఎస్.కె బాబ,ఎండీ.ఫక్రొద్దీన్, సయ్యద్.షఫి, మహమ్మద్ ఖాజహుస్సేన్ మహమ్మద్ రాజ్.మహ్మద్. సయ్యద్ ఖలీల్, సయ్యద్ .రహెమాన్.ఎండీ మహెమూద్.హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటిలో మోనో క్రోటో పాస్ మందు కలిపిన ఉపాధ్యాయుడు



విద్యార్థులపై విషప్రయోగం ఘటనపై అధికారుల ఆగ్రహం

ఘటనపై కదిలిన అధికార యంత్రాంగం

బాధ్యులైన వారిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు

దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల మధ్య ఆధిపత్య పోరు

నలుగురిపై సస్పెన్షన్ వేటు

ఘటనపై విచారణ ప్రారంభించిన భూపాలపల్లి పోలీసులు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 23 మేజర్ న్యూస్: భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ లో విద్యార్థులు తాగే నీటిలో మోనో క్రోటో పాస్ మందు కలిపిన ఘటనపై జిల్లా అధికార యంత్రాంగం సీరియస్ గా తీసుకున్నారు. శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ఎస్పీ కిరణ్ ఖరె లు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన అనంతరం నలుగురిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఎంఈఓ అజ్మీర దేవా నాయక్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. శుక్రవారం విషం కలిపిన కలుషిత మంచినీరు త్రాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటన పై జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తం అవుతుంది. రెసిడెన్షియల్ లోని ప్రిన్సిపాల్ ఉపాధ్యాయుల మధ్య తలెత్తిన ఆదిపత్యపూరి విషప్రయోగానికి కారణమని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. సస్పెన్షన్ వేటితోపాటు వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెసిడెన్షియల్ విష ప్రయోగం ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనియాంశమైంది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరిపించుకున్నారు.





## భవిత స్కూల్ ను సందర్శించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, ఆగస్టు 23, మేజర్ న్యూస్ సూర్య: జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న భవిత స్కూల్ ను విద్యా శాఖ అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ శనివారం సందర్శించారు.పాఠశాలకు 2 లక్షల రూపాయల తో ఆట వస్తువులను అందించగా వాటిని స్వయంగా పరిశీలించారు. అనంతరం పాఠశాలలో చేపడుతున్న ప్లాట్ ఫామ్ సివిల్ వరక్స్ పరిశీలిస్తూ నాణ్యతతో చేపట్టాలన్నారు. ప్రత్యేక వసతులు గల పాఠశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు ఉండరాదని అందుకు అన్ని విధాలుగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్, ఏ డి మూర్తి, సీఎం ఓ నాగరాజు ,జనగాం ఎంఈఓ శంకర్ రెడ్డి, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జనగాలంచ బ్రిడ్జికి శాశ్వత నిర్మాణానికి మోక్షం ఎప్పుడు ?



తాత్కాలిక మరమ్మత్తు పనులుతోనే సరి

ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదు

మహా జాతర నాటికి పూర్తి అయ్యేనా

తాడ్వాయి ఆగస్టు 23మేజర్ న్యూస్ సూర్య: తాడ్వాయి,పస్రా మధ్యలో ఉన్న జనగాలంచే బ్రిడ్జి,మొండ్యాల తోగు సమీపంలో ఉన్న కల్వర్టు లు కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు.బ్రిడ్జి లు పూర్తిగా శిథిలావస్థలోకి చేరుకున్నాయి.గత సంవత్సరం ఆగస్టులో కురిసిన భారీ వర్షాలతో బ్రిడ్జి పూర్తిగా బ్రిడ్జి ధ్వంసం అయింది. అనంతరం తాత్కాలిక మరమ్మత్తులతో పనులు చేపట్టారు. మళ్లీ ఈ సంవత్సరం ఇటీవల కురిసిన భారీ వర్షాలతో బ్రిడ్జి పూర్తిగా వరద కోతకు గురై ప్రమాదకరంగా తయారయింది. వచ్చే ఏడాది జనవరి 28 నుంచి జరిగే మహా జాతరకు.తెలుగు రాష్ట్రాల నుంచే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా బస్సులలో వివిధ వాహనాలలో భక్తులు మేడారం జాతరకు తరలివస్తుంటారు. ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉంది. ఈ బ్రిడ్జి పై నిత్యం వందలాది ఇసుక లారీలు, ఇతర వాహనాలు భద్రాచలం,భూపాల్ పట్నం ,చతిస్గడ్ ,బయ్యారం మణుగూరు నిత్యం వాహనాలు వెళుతూ ఉంటాయి.సంబంధిత శాఖ అధికారులు బ్రిడ్జి శాశ్వత నిర్మాణం పై పనులు చేపట్టి జాతర నాటికి వినియోగంలోకి తీసుకురావాలని వాహనదారులు కోరుతున్నారు.గత సంవత్సరం అనేక ప్రమాదాలు జరిగి నయని ఇప్పటికైనా ప్రమాదాలు జరగకుండా బ్రిడ్జి కి శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



## నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలి

నగర మేయర్ గుండు సుధారాణి

కమిషనర్ తో కలిసి స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులపై సమీక్ష



వరంగల్ టౌన్, ఆగస్టు 23, మేజర్ న్యూస్ సూర్య: నిర్దేశిత గడువు లోగా స్మార్ట్ సిటీ మిషన్ పనులు పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ స్మార్ట్ సిటీ ప్రతినిధుల ను ఆదేశించారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో నిర్వహించిన స్మార్ట్ సిటీ మిషన్ కు చెందిన అభివృద్ధి పనుల పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూస్మార్ట్ సిటీ మిషన్ లో భాగంగా నగర అభివృద్ధికి కొనసాగుతున్న ఫీనిషింగ్ స్టేజిలో ఉన్న పసులైన భద్రకాళి బండ్, వడ్డేపల్లి బండ్, గ్రాండ్ ఎంట్రన్స్, ఫూట్ పాట్ తదితర పనులలో వేగం పెంచి అక్టోబర్ చివరి నాటికి పూర్తి చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఈ ఈ లు రవికుమార్, సంతోష్ బాబు, మాధవి లత తో పాటు డిఈ లు ,ఏఈ లు, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, బాబులాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### మట్టి విగ్రహాలను అందజేసిన మేయర్,కమీషనర్



వరంగల్ టౌన్, ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ హితం కోసం మట్టి ప్రతిమలను పూజించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శని వారం బల్దియా ప్రధాన కార్యాలయ కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నగర మేయర్, కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లు పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను మెప్మా ఆర్.పి.లు, ఎస్ హెచ్ జిలు, బల్దియా సిబ్బందికి పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గా బల్దియా ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ మండలి ద్వారా కేటాయించే మట్టి వినాయకులను మెప్మా, బల్దియా సిబ్బందికి పంపిణీ చేస్తున్నామని, ఈ సంవత్సరం సుమారు 50 వేల విగ్రహాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్యంతో పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, అందమైన సమాజాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇందుకోసం నగర ప్రజలకు ఆదర్శం గా నిలవడానికి బల్దియా తరపున ఆర్.పి.లు, ఉద్యోగులు, సిబ్బంది కి మట్టి విగ్రహాలను అందజేయడం జరిగిందని, నగర ప్రజలు పర్యావరణ స్ఫూర్తిని కొనసాగిస్తూ మట్టి వినాయకులను ప్రతిష్టించి పూజించాలని అన్నారు. బల్దియా వ్యాప్తంగా 66 డివిజన్ లలో మట్టి వినాయక ప్రతిమలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ చాహాత్ బాజ్ పాయి మాట్లాడుతూ పిఓపి కు బదులు కాలుష్య రహిత మట్టి విగ్రహాలను పూజించే విధంగా ఎస్ హెచ్ జిలు, మహిళలలో చైతన్యం కల్పిస్తూ ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో ఆదనపు కమిషనర్ జోనా, సి హెచ్ ఓ రమేష్,సి. ఎం.హెచ్.ఓ రాజారెడ్డి,ఎంహెచ్ఓ రాజేష్, ఉప కమిషనర్ సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే

# చర్యలు తప్పవు

### రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదు

### ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య

### కష్టపడితేనే భవిష్యత్ లో ఉన్నత స్థానం

### జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





స్టేషన్ ఘనపూర్, ఆగస్టు 23,మేజర్ న్యూస్(సూర్య):కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఆగ్రో కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా యూరి యా అమ్మకాలకు సంబంధించిన రిజిస్టర్ ను స్టాక్ బోర్డును ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని తెలిపారు. అందుకు తగ్గట్టుగా అమ్మకాలు జరగాలన్నారు. సన్న, చిన్న కారు రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రతి బస్తా అమ్మకానికి సంబంధించిన పూర్తి వివరాలు నమోదు కావాలన్నారు. అనంతరం చాగల్లు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల అటెండెన్స్ రిజిస్టర్ ని పరిశీలంచారు. అనుమతి లేకుండా ఏ టీచర్ గైర్హాజరు కావద్దని ఉపాధ్యాయులకు సూచించారు.అనంతరం 10 వ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో కలెక్టర్ పలు అంశాల మీద మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా, పరిశుభ్రంగా వంట తయారీ ఉంటుందా అని అడిగి తెలుసుకున్నారు. తరగతులు ఎలా జరుగుతున్నాయిఏ విద్యార్థి ఏ సబ్జెక్ట్ లో వీక్ గా ఉన్నారు, అలాంటి వారిపైన టీచర్ లు ప్రత్యేక దృష్టి పెడుతున్నారా అని విద్యార్థులను అడిగారు.ఫైనల్ ఎగ్జామ్స్ కి ఇప్పటి నుండే ఒక ప్రణాళిక రూపొందించుకోవాలని, రోజూ ఉదయాన్నే లేవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాదిస్తే ముందు ముందు చదువులకు ఉత్సాహాన్ని నింపుతాయన్నారు ఆ దిశగా విద్యార్థులు ఉన్నత ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారి కొమురయ్య, మండల వ్యవసాయాధికారి చంద్రన్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### కమలాపూర్ మండలంలోని గూడూరు, కమలాపూర్, మర్రిపల్లి గూడెం లోని రెండు పడక గదుల ఇళ్లు,

### దేశరాజుపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్







కమలాపూర్, ఆగస్టు 23, మేజర్ న్యూస్ సూర్య: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. శనివారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని గూడూరు గ్రామంలో రెండు పడక గదుల ఇళ్లు, కమలాపూర్ లో 270 రెండు పడక గదుల ఇళ్లు, మరిపెల్లి గూడెంలో 50 రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాలలో తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ, తదితర మౌలిక వసతుల కల్పన, పైలట్ గ్రామమైన మండలంలోని దేశరాజు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని గృహ నిర్మాణ, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో మౌలిక వసతుల కల్పన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతి గురించి ఆ శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మూడు గ్రామాలలోని రెండు పడక గదుల ఇళ్ల సముదాయంలో తాగునీరు విద్యుత్ డ్రైనేజ్ వ్యవస్థల పనులను త్వరగా పూర్తి చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. దేశరాజుపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు పూర్తిస్థాయిలో నిర్మాణాలను పూర్తి చేసుకుని సెప్టెంబర్ 15 నాటికల్లా గృహప్రవేశాలకు సిద్ధం చేసి ఉంచాలని లబ్ధిదారులకు, అధికారులకు సూచించారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు 45 రోజుల్లో నిర్మాణ పనులు ప్రారంభించక పోతే వాటిని రద్దు చేస్తామన్నారు. ఇల్లు మొదలుపెట్టిన లబ్ధిదారులు 90 రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. ఇండ్ల నిర్మాణాలను మరింత వేగవంతం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట గృహ నిర్మాణ శాఖ డీఈ సిద్దార్థ నాయక్, ఆర్ అండ్ బి డీఈ రాజు పాండే, కమలాపూర్ తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో గుండె బాబు, సంబంధిత శాఖ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కొడవటంచ ఆలయ పనులపై ఎమ్మెల్యే పరిశీలన



## నాణ్యతతో సమయానికి పూర్తి చేయాలంటూ ఆదేశం

రేగొండ, ఆగస్టు 23, మేజర్ న్యూస్ (సూర్య): భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారంగా ప్రసిద్ధి పొందిన రేగొండ మండల కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శనివారం సాయంత్రం పరిశీలించారు. ఆలయ గర్భగుడి సహా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న పనులను సదరు గుత్తేదారు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చూడాలని ఆయన అధికారులకు, గుత్తేదారుకు ఆదేశాలు జారీ చేశారు. అంతకముందు బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## సిరికొండ అమృతారావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

### మృతుని కుటుంబానికి పరామర్శ

మండలంలోని గూడెపల్లి గ్రామానికి చెందిన సిరికొండ అమృతారావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అమృతారావు చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించిన ఆయన, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మా ఫ్లాట్లలో సర్వేలు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయొద్దు

పర్వతగిరి ఆగస్టు 23 సూర్య న్యూస్ : పర్వతగిరి మండలం దౌలత్ నగరం గ్రామ కంఠం భూమిలో ప్లాట్లు కొనుగోలుదారులు వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగ రాజుకు వినతిపత్రం శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ హనుమకొండ నందు అందజేశారు. సంబంధిత అధికారులకు తెలియజేసి తమకు ఎలాంటి ఇబ్బం దులు జరగకుండా చూస్తానని ఎమ్మెల్యే నాగరాజు తెలిపారు. సర్వహక్కులు కలిగి ఉన్నటువంటి దౌలత్నగరం గ్రామకంఠం భూమిని ఎస్సీ ఎస్టీ బీసీలకు సంబంధించిన వాళ్లు ప్లాట్లను కొనుగోలు చేసుకున్నట్లు పదేపదే అబద్ధాలను ప్రచారం చేస్తూ తీవ్ర ఆందోళనకు స్థానిక నాయకులు గురిచేస్తున్నట్లు తెలిపారు. 1970లో ఖరీదు పూర్వకంగా కొన్న గ్రామ కంఠం భూమిపై సర్వహక్కులు పర్వతగిరి గ్రామానికి చెందిన చిదురాల ఉపేందర్ కుటుంబ సభ్యులకే చెందుతుందని కోర్టు ఇచ్చిన తీర్పును ఆధారంగా చేసుకుని జరిగిన రిజిస్ట్రేషన్ లని తప్పుడు రిజిస్ట్రేషన్ లంటూ అమాయకులను మభ్యపెడుతూ, అధికారు





లను కూడా తప్పుదోవ పట్టిస్తూ ప్లాట్లు కొనుక్కొని ఇల్లు కట్టుకున్న మమ్మల్ని భయభ్రాంతులను గురి చేస్తున్నారు, గ్రామకంఠం భూములు ప్రభుత్వ భూములు కావని అయి ఉండాల్సిన అవసరం లేదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మరియు తెలంగాణ హైకోర్టు కూడా ఎన్నో సందర్భాలలో తీర్పును ఇచ్చాయి వీటిపై అవగాహన లేని అమాయకులను మభ్యపెడుతూ మాకు ఇబ్బంది గురి చేయకుండా నిజానిజాలను కలెక్టర్ మరియు తాసిల్దార్ గార్లకి గత వారమే ఆధారాలతో సహా డాక్యుమెంట్లను కూడా సమర్పించి విన్న వించుకోవడం జరిగింది అని ఎమ్మెల్యేకు తెలిపారు.అయినప్పటికీ సర్వేల పేరుతో అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతున్నది అన్నారు.దీనిపై ఎమ్మెల్యే గారికి విన్నవించుకొని సరైన దర్యాప్తు చర్యలు తీసుకునే విధంగా అధికారులను ఆదేశించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు పటియానాయక్ మాలోతు శీను పసునూరి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన బొగ్గుల శ్రీను కనపడక వారం




వెంకటాపురంనూగూరు, ఆగస్టు 23, సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రానికి చెందిన బొగ్గుల శ్రీను (49) కనపడక వారం రోజులు గడిచినా ఎలాంటి సమాచారం లభించక పోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈనెల 16వ తేదీన శివాలయం సమీపంలోని కంకల వాగు వంతెన వద్ద శ్రీను కనిపించినట్లు స్థానికులు చెబుతు న్నారు. ఆ సమయంలో వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆయన ప్రమాదవశాత్తు వాగులో పడిపోయి ఉంటారనే అనుమానం వ్యక్తమవుతోంది. దీంతో బంధువులు, మత్స్యకారులు వాగు ఒడ్డున గాలింపు చేపట్టారు. గోదావరి వరకు అన్వేషించినా ఎటువంటి ఫలితం దొరకలేదు. ఇటీవల గోదావరి వరదల కారణంగా కంకలవాగులోనూ వరద నీరు ఉధృతంగా పారిపోవడం గాలింపుకు అడ్డంకిగా మారింది. వెంకటాపురంలోఅందరితో కలిసిమెలిసి తిరిగే ఆయన ఆచూకీ దొరకక పోవడంతో కుటుంబం, బంధువులు ఆవేదన చెందుతున్నారు.

## సాయిదీప్ ని పరామర్శించిన చల్లా ధర్మారెడ్డి



గీసుగొండ ఆగస్ట్ 23 మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై హన్మకొండలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన మాసాని సాయిదీప్ ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో కార్పొరేటర్ సుంకరి శివ,బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంభోజరాజు చెరువును పరిశీలించిన వర్క్ ఇన్స్పెక్టర్



తాడ్వాయి ఆగస్టు 23మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని పురాతన కాలం నాటి కాంభోజరాజు చెరువు ను ఐ బి డిఈ సదయ్య ఆదేశానుసారం చెరువును వర్క్ ఇన్స్పెక్టర్ రవి,శనివారం పరిశీలించారు. భారీ వర్షాలతో ఇటీవల కురిసిన తూము లీకేజీ, మత్తడి బుంగలు పడడంతో వాటిని రవితోపాటు సహాయకులు నీరు బయటకు వెళ్లకుండా పూడ్చివేశారు.వర్షాలు తగ్గిన అనంతరం పూర్తిస్థాయిలో పనులు చేపడతామని డి ఈఈ సదయ్య తెలిపారు.

# రైతులకు రబి సీజన్ బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి



## సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

గోవిందరావుపేట, ఆగస్టు 23 (మేజర్ న్యూస్ సూర్య) : రబీలో రైతులు పండించిన ధాన్యానికి బోనస్ డబ్బులు వెంటనే రైతుల అకౌంట్లో జమ చేయాలని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గుండు రామస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల కార్యదర్శి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెబుతూ రైతాంగం సమస్యలు పరిష్కరించ డంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలైనా రబీ సీజన్ బోనస్ డబ్బులు నేటి వరకు చెల్లించలేదని ఆయన ఆరోపించారు. ప్రకృతి వైపరీత్యాలతో ధాన్యం దిగుబడి తగ్గి పెట్టబడులు రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు . రైతులు వ్యవసాయానికి పెట్టుబడులు పెరిగాయని దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకుంటామని ప్రగాల్భాలు పలికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్నాయని విమర్శించారు. రవి సీజన్ పూర్తయి రెండు నెలలు గడిచిన నేటి వరకు బోనస్ డబ్బులు చెల్లించడంలో ఎందుకు ప్రభుత్వం తాత్సారం చేస్తుందో తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు ప్రభుత్వం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే బోనస్ డబ్బులు రైతుల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతమని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గొంది రాజేష్,తీగల ఆగిరెడ్డి ,కడారి నాగరాజు, కోటే కృష్ణారావు, ఖ్యాతం సూర్యనారాయణ, కన్నోజు సదానందం, కాపకోటేశ్వరరావు, గుండు లేనిన్, గోపిశెట్టి ఐలయ్య, ఉపేంద్ర చారి, వంక నాగేష్, అజ్మీర సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం



## యూరియా లేక రైతుల ఇబ్బందులు

## సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి

## బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతే కర్ణాకర్ రెడ్డి

గణపురం రూరల్ ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య:రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండలంలో యూరియా లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం జిల్లా యంత్రాంగం స్పందించి రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలని గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం వారి విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమం విషయంలో మాట తప్పిందని కనీసం రైతులకు యూరియా అందించలేని దుస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందని లేనిపక్షంలో రైతుల కోసం రైతు సంక్షేమం కోసం ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచులు తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, ఉడుత సాంబయ్య, పేరాల దేవేందర్ రావు, మామిండ్ల సాంబయ్య, గాజర్ల చింటూ గౌడ్, వాజిద్, తదితరులు ఉన్నారు.




## మచ్చాపూర్ మాజీ సర్పంచ్ రేగురి రవీందర్ రెడ్డి గారి మనుమరాలు ఘనంగా పుట్టినరోజు వేడుకలు

## కొబ్బరి మొక్కల పంపిణీ

గోవిందరావుపేట, ఆగస్టు 23 (మేజర్ న్యూస్ సూర్య) : మాజీ సర్పంచ్ రేగు రవీందర్ రెడ్డి సంధ్యారాణి దంపతుల మనమరాలు రేగురి హేత్విక రెడ్డి 7వ పుట్టినరోజు వేడుకలు చల్వాయి గ్రామంలో శనివారం ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలకు ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ తన మనమరాలు పుట్టినరోజు వేడుకల సందర్భంగా రాష్ట్రంలో పెరుగుతున్న పర్యావరణానికి మంచి జరిగే విధంగా తన వంతు సహాయంగా అందరూ చెట్లు పెంచాలని ఉద్దేశంతో 200 కొబ్బరి మొక్కలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నరసింహ నాయక్ మాట్లాడుతూ ప్రజలందరూ పుట్టినరోజు వేడుకల సందర్భంగా వృధా ఖర్చులకు వెళ్లకుండా పిల్లలు సేవాభావంతో ముందుకు వెళ్లడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు, మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, చల్వాయి మాజీ సర్పంచ్ ఈసం సమ్మయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు నాం పూర్ణచందర్, భూ రెడ్డి మధు, మాజీ ఎంపీటీసీ వెలిశాల సరూప, చుక్క గట్టయ్య, గుమ్మడి ప్రసాద్, కృష్ణారెడ్డి, దర్శనాల సంజీవ, రమేష్, రేండ్ల సంతోష్, సామ రామిరెడ్డి, కొండ రమేష్, గోదా కనకయ్య, గూడూరు శ్రీనివాస్, గజ్జల రంజిత్, వడి అశోక్, ఊట్ల మోహన్, కుమ్మరి వెంకన్న, ఎండి ఫక్రుద్దీన్, ఇరుప విజయ, పూసల మంజుల, పున్నమి అజయ్, తేజ సూరత్, సింగ్ అల్వాల శ్రీనివాస్, గట్టు ధర్మయ్య, అజ్మీర బిక్కు, పున్నం రవి, నాగరాజు, దేవేందర్, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వేలాడుతున్న కేబుల్ వైర్లను తొలగించిన విద్యుత్ సిబ్బంది



స్టేషన్ ఘనపూర్, ఆగస్టు23,మేజర్ న్యూస్(సూర్య): డిఈఈ ఆపరేషన్ ఘనపూర్ టిజిఎన్పిడిసిఎల్ వై.రాంబాబు ఆదేశాలతో శనివారం ఏఈ ఆపరేషన్ ఘనపూర్ టౌన్ పి.శంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది ఘనపూర్ టౌన్ మేన్ రోడ్ ఎస్సీ కాలనీ సమీపంలో విద్యుత్ స్థంబాలపై వేలాడుతున్న ఇంటర్నెట్,కేబుల్ వైర్లను తొలగించి కేబుల్ ఆపరేటర్లకు సమాచారం ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఏఈ మాట్లాడుతూ ఇంటర్నెట్,కేబుల్ ఆపరేటర్లు విద్యుత్ స్థంబాలపై అమర్చి వదులుగా ప్రమాదకరంగా ఉన్న కేబుల్ వైర్లను తొలగించి విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని సిబ్బంది సహాయంతో క్రమ పద్ధతిలో అమర్చుకుని ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సహకరించాలని తెలిపారు. వెంటనే స్పందించిన ఇంటర్నెట్ కేబుల్ ఆపరేటర్లు వదులుగా వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్న కొన్ని కేబుల్ వైర్లను సరిచేసి రేపటి నుండి యుద్ధప్రాతిపదికన ప్రమాదకరంగా ఉన్న అన్ని కేబుల్ వైర్లను సరిచేసి విద్యుత్ అధికారులకు నివేదిస్తామన్నారు. ఇకనుండి విద్యుత్ సిబ్బందితో కలిసి ప్రమాదాలు జరగకుండా సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫోర్మెన్ ఎడ్ల రాజేందర్,లైన్ ఇన్స్పెక్టర్ వడ్డేపల్లి యాదగిరి,లైన్మెన్ అన్వర్ పాషా,అసిస్టెంట్ లైన్మెన్ నాగరాజు,అశోక్,శ్రీను,కేబుల్ ఆపరేటర్లు మని,అన్నమయ్య,పి.శ్రీనివాస్, నర్సింగం,సతీష్ పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారానికై మహాధర్నా

## యు.ఎస్.పి.సి మహాధర్నాకు తరలిన టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు




వరంగల్ ఆగస్ట్ 23 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికై యు.ఎస్.పి.సి తలపెట్టిన మూడు దశల ఆందోళనా కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ లోని ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా నాయకులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్ మాట్లాడుతూ గత 20 నెలలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రతి నెలా రూ.700 కోట్లు విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న 5 డి.ఎ లను మంజూరు చేయాలని, పి.ఆర్.సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2003 డి.ఎస్.సి ద్వారా నియామకమైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పునరుద్ధరించాలని,సి.పి.ఎస్ ను రద్దు చేసి ఒ.పి.ఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు పనిచేయక ఉపాధ్యాయులు ఇబ్బందిపడుతున్నారని, నూతన ఆరోగ్య పథకాన్ని వెంటనే అమలు చేసి కెజిబివి, మోడల్ స్కూల్, గురుకుల,ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వర్తింప చేయాలన్నారు.అసంబద్ధంగా ఉన్న గురుకుల పాఠశాలల పనివేళలను మార్చాలన్నారు.కెజిబివి,యు.ఆర్.ఎస్, సమగ్రశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలన్నారు.గురుకుల, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ రూపొందించి ఖాళీగా ఉన్న డి.ఈ.ఒ, డిప్యూటీ ఇ.ఒ, ఎం.ఇ.ఒ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

5571 పి.ఎస్.హెచ్.ఎం పోస్టులను మంజూరు చేసి బి.ఎడ్, డి.ఎడ్ అర్హతలున్న ఎస్.జి.టి లందరికీ పదోన్నతి కల్పించాలన్నారు. జి.ఒ. 317 కారణంగా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాకు బదిలీ చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టి.ఎస్.యు.టి.ఎఫ్ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి సి. సుజన్ ప్రసాదరావు, ఉపాధ్యక్షులు మ్రి అన్నాదేవి, కార్యదర్శులు కె.రమేష్, పాక శ్రీనివాస్, కె.రవీందర్, నామోజు శ్రీనివాస్, చంద్రయ్య ఆడిట్ కమిటీ కన్వీనర్, గుండు కరుణాకర్, సభ్యులు పోశాల కుమారస్వామి, కెజిబివి కన్వీనర్ టి.రేణుక, మోడల్ స్కూల్స్ కన్వీనర్ జు.నీలాద్రి మండల బాధ్యులు డి.రవీందర్, శంకర్, అరవింద్ కుమార్, మల్సూర్, రామ్మోహన్ , మల్లయ్య,శివప్రసాద్,శశిధర్, రామ్మోహన్ రావు, శివప్రసాద్, సువర్ణ గ్రేస్, నాగబెల్లి కుమారస్వామి, పొన్నం రవి, వేణు , మహేందర్ రెడ్డి, పొన్న రవి, విజయ్,కుమారస్వామి, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో అపరిష్కృత సమస్య పరిష్కరించాలి

### తాహసిల్దార్ కు మెమోరాండం అందజేసిన బిజెపి నాయకులు



తాడ్వాయి ఆగస్టు 23మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని అపరిస్కృత సమస్యలు పరిష్కరించాలంటూ బిజెపి నేతలు స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో అందించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీల అబద్ధాల మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీర్చగా పోగా కనీసం మండలం లో ఉన్నటు వంటి సమస్యలు ఐన ప్రతి గ్రామంలో సైడు కాలువలు నిర్మిచ్చకపోవటం,నిర్మించిన వాటిపై నిర్వహణ లేకపోవడం తో దోమలు ఈగలు పెరిగి ఈ కాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.వాటి నిర్వహనను సక్రమంగా చేపట్టాలని కోరారు.మండలంలో ఎక్కడైతే రోడ్లు లేని ప్రాంతాలలో త్వరిత గతిన రోడ్లు నిర్మిచాలని తాడ్వాయి మండలం ఆటవి ప్రాంతం అయినందున స్థానిక హెల్త్ సెంటర్లల్లో వైద్యులు, సిబ్బంది, ఎల్లవేళలా అందుబాటులో ఉండేటట్టు చూడాలని కోరారు.జంపన్న వాగు నుండి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి భర్తపురం నరేష్ , కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా హన్మాంతరెడ్డి ,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీకాంత్ ,మండల ప్రధాన కార్యదర్శి చెంగల సుభాష్,మండల నాయకులు పోరిక వెంకట్రాం ,సేనాపతి ,చెవుగాని రఘుబాబు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలి

### కేంద్ర ప్రభుత్వ పథకాలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

### బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు



గణపురం ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య :పేద ప్రజలకు ఎంతో మేలు చేసే కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం అమలు చేయాలని బిజెపి మండల శాఖ అధ్యక్షుడు ఊర నవీన్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదేవిధంగా కొనసాగిందని ప్రస్తుత ప్రభుత్వం అదే బాటలో నడుస్తుందన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉండే మహిళలకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో మాతృ వందన యోజన పథకం ప్రవేశపెట్టిందని ఆ పథకం వల్ల గర్భిణీ స్త్రీలకు రెండు విడతల్లో అంగన్వాడి కేంద్రాల ద్వారా సుమారు 5000 రూపాయలు వారికి అందించే అవకాశం ఉంటుందని నవీన్ రావు అన్నారు. గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయకపోవడం వల్ల 12 సంవత్సరాల పాటు నిరుపేద కుటుంబాల మహిళలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కేంద్ర ప్రభుత్వ పథకాలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## బీఆర్ఎస్ కుటుంబాలకు అండగా ఉంటా

### మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

### 15,16 డివిజన్ లలో బాధిత కుటుంబాలకు చల్లా పరామర్శ



గీసుగొండ ఆగస్ట్ 23 మేజర్ న్యూస్ (సూర్య): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 15,16 డివిజన్ లలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు.పర్యటనలో భాగంగా గొర్రెకుంట బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లాదెళ్ల రాజు(లవ్ రాజు)కు కొడుకు జన్మించి మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బందేల నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించారు.అలాగేకొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన లాదెళ్ల సంతోషమ్మ పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ ధర్మారం గ్రామంలో ఇటీవలే మృతిచెందిన కూస శంకరయ్య,వల్లెం సారయ్య కుటుంబాలను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనీషా శివ కుమార్, బిఆర్ఎస్ నాయకులు గోలి రాజయ్య,దొంగల రమేష్,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు

### సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క



ములుగు, సూర్యప్రతి నిధి ఆగస్టు 23 (మేజర్ న్యూస్); రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు జిల్లా కేంద్రంలో ఘనం గా జరిగాయి. బాదం ప్రవీణ్ పుట్టినరోజును పురస్కరించుకొని మంత్రి సీతక్క ఆయనకు శాలువా కప్పి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజే శారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్,ములుగు వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, బ్లాక్ కాంగ్రెస్ ములుగు అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ములుగు జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో బాదం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అభిమానాన్ని చాటుకున్నారు. అంతేకా కుండా జిల్లాలోని కళాకారులు సైతం బాదం ప్రవీణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పాటు ప్రతినిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న బాదం ప్రవీణ్ పుట్టినరోజు వేడుకలు శనివారం ములుగు లో ఘనంగా జరిగాయి. రైస్ మిల్లర్లు అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతూ జిల్లా రైతుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న బాదం ప్రవీణ్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా ప్రజానికం పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపి తమతమ అభిమానాన్ని తెలియజేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తన పుట్టినరోజు వేడుకలు ఈ ఏడాది అంగరంగ వైభవంగా జరిగాయని, తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా బాదం ప్రవీణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిర్లక్ష్యం పై కలెక్టర్ సీరియస్

### కొరికి శాల ఎస్ఓ పిఈటీల పై వేటు

### అర్బన్ రెసిడెన్షియల్ లో ముగ్గురు

### ఉద్యోగాల నుండి టర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారి



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 23 మేజర్ న్యూస్: అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంచినీటి లో పురుగుల మందు కలపడం, మొగుళ్లపల్లి కెజిబివి పాఠశాలలో ఆహారం కలుషిత ఘటనలకు కారకులైన సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విధుల నుండి టెర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపిన సంబంధిత సిబ్బందిపై కొరడా జులిపించారు. శనివారం రాత్రి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు, ఒక వంట మనిషిని బాధ్యతారాహిత్యం కారణంగా తొలగించారు మొగుళ్లపల్లి కెజిబివి పాఠశాలలో ఆహారం కలుషిత సంఘటనపై ఇప్పటికే నలుగురు వంట మనుషులను తొలగించగా,రెండు రోజుల క్రితం ఆహారం కలుషితమైందన్న అంశంపై తాజాగా ఎస్ వో శైలజను, పిఈటీ శ్రావణిపై కూడా వేటు వేసి చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయమై ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహారం, తాగునీరు నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన బాధ్యులపై జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకున్నారు.ఆగస్టు 21, 22 తేదీల్లో భూపాలపల్లి జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థులు ఆహారం కారణంగా ఫుడ్ పాయిజన్కు గురై ఆసుపత్రిలో చేరడం, అలాగే ఆహారంలో పురుగులు, కలవడం వంటి ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో సంబంధిత బాధ్యుల నిర్లక్ష్యం బయటపడిందని ఆయన తెలిపారు.కేజీబీవీ మొగుల్లపల్లికొరికిశాల పాఠశాలలో విధుల్లో నిర్లక్ష్యం, అధికారుల సూచనలను పట్టించుకోకపోవడం కారణంగా శ యు. శ్రావణి, పిఈటీను విధుల నుండి తొలగించారు అదే పాఠశాలలో₹ పర్యవేక్షణలో విఫలమైనందుకు ప్రత్యేక అధికారి బి. శైలజను కూడా విధుల నుండి తొలగించారు. ఆమె స్థానంలో సీఆర్టీ ఫిజిక్స్ ఎ. ప్రియాంకను తాత్కాలిక ఇన్చార్జ్ ఎస్ఓ గా నియమించారు.జిల్లా కేంద్రంలోని సుభాష్ చంద్ర బోస్ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు పురుగుల. మందు కలిపిన కలుషిత నీరు ఇచ్చిన ఘటనతో పాటు విద్యార్థులను భయపెట్టడం, శారీరక దాడి చేయడం వంటి తీవ్రమైన ఆరోపణలతోహెచ్. సూర్యకిరణ్, సీఆర్టీ,బి. వేణు సీఆర్టీ,పి. రాజేందర్, సీఆర్టీ సిహెచ్. రాజేశ్వరి అసిస్టెంట్ కుక్విధుల నుండి తొలగింపు చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యానికి హాని కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం ఉండదని, భవిష్యత్తులో కూడా ఎవరు నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు నిలయం

# బోనాల పండుగ ఉత్సవాలు

### ఏకశిలా హాస్పిటల్ చైర్మన్ కర్ణాకర్ రెడ్డి

### కాట్రపల్లిలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

రాయపర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలోని సాంస్కృతి సాంప్రదాయాలకు నిలయం బోనాల పండుగ ఉత్సవాలని హన్మకొండ ఏకశిలా హాస్పిటల్ చైర్మన్ కుందూరు కరుణాకర్ రెడ్డి అన్నారు శనివారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని గ్రామస్తులు బోనాల పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ ఉత్సవాలకు గ్రామ అభివృద్ధి ప్రదాత హనుమకొండ లోని ఏకశిర హాస్పిటల్ చైర్మన్ కుందూరు సంధ్య రాణి కరుణాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎడ్ల ప్రభ బండ్ల ర్యాలీని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ ఉత్సవాలు గ్రామాలలోని అన్ని వర్గాల ప్రజలు ఎంతో ఇష్టంగా చేసుకునే పండుగ ఇది అన్నారు గ్రామంలోని పాడి పంటలు సమృద్ధిగా ఉండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తమ ఇష్టదైవమైన శ్రీ లక్ష్మీనరసింహస్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు అనంతరం గ్రామస్తులు ఎడ్ల బండ్లు ట్రాక్టర్లను గ్రామ శివారులో గుట్టపై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు సమర్పించుకుని నైవేద్యాలను సమర్పించి తీర్థప్రసాలను స్వీకరించారు అనంతరం గ్రామంలో ఉన్న మారెమ్మ పోచమ్మ ముత్యాలమ్మ ఆలయాల



చుట్టూ ఎడ్లబండ్లు ట్రాక్టర్లతో ప్రదక్షిణలు చేసి మొక్కులు సమర్పించుకున్నారు అనంతరం ఆడపడుచులు బోనుమెత్తి శివ సత్తి పూనకాలతో డప్పు చప్పులతో ఊరేగుతూ పోచమ్మ మారెమ్మ ముత్యాలమ్మలకు బోనాలను సమర్పించుకొని మొక్కులను చెల్లించి నైవేద్యాలను ప్రసాదించి అంగరంగ వైభవంగా పండుగ ఉత్సవాలను జరుపుకున్నారు బోనాల పండుగ ఉత్సవాలతో గ్రామంలోని సందడి వాతావరణాన్ని నెలకొంది ఆడపడుచులు తోబుట్టువులు అందరూ ఈ పండుగకు అతిథులుగా రావడంతో కుటుంబ సభ్యులు ఎంతో ఆనందంగా గడిపారు.







### సురవరం సుధాకర్ రెడ్డి సేవలు మరువలేనివి

స్టేషన్ ఘనపూర్, ఆగస్టు23,మేజర్ న్యూస్(సూర్య):సిపిఐ సీనియర్ నాయకుడు జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి10 గంటలకు మరణించారు.ఈ సందర్భంగా శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష పోరాటాలకు తీరని లోటని అన్నారు. ఆయన ఏఐఎస్ ఎఫ్, విద్యార్థి సంఘానికి జాతీయ కార్యదర్శిగా ఉన్నారని అదేవిధంగా ఏ ఐ వై ఎఫ్ కు జాతీయ అధ్యక్షుడి గా పని చేసారని గుర్తుచేశారు. సిపిఐ పార్టీకి జాతీయ కార్యదర్శిగా 2 పర్యాయాలు సేవాలందించారని గుర్తు చేసుకున్నారు. తన జీవితం మొత్తం కార్మిక కర్షక వర్గ పోరాటాలకే అంకితం చేసారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి రహ్మతుల్లా, ఎండి యనస్, తోట రమేష్, జీడీ ఆశీర్వాదం, బి.యాదగిరి, కొలిపాక రంజిత్, తిరుమలదాసు తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ



జఫర్ గడ్, ఆగస్టు 23మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన బిజెపి మండల ఉపాధ్యక్షుడు పందిబోయిన రాజు తాత శుక్రవారం మరణించింది తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని కల్పించిన బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు స్టేషన్ ఘన్పూర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జి పెరుమాండ్ల వెంకటేశ్వర్ల శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు మన ప్రగాఢ సంతాపన సానుభూతి వ్యక్తపరిచారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్ ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మహ్మద్ వలిపాషా ,స్థానిక సంస్థల మండల కన్వీనర్ మారేపల్లి రవి , బీజేవైఎం మండల అధ్యక్షులు తాళ్లపల్లి సురేష్ గౌడ్ ,మండల నాయకులు కుక్కల మల్లయ్య ,బూత్ అధ్యక్షులు రాపర్తి వినయ్ మోర్చా బూత్ అధ్యక్షులు ఏడెల్లి కార్తీక్ తదితరలు పాల్గొన్నారు

### మృతుడి కుటుంబానికి పరామర్శ

**పార్థివ దేహాన్ని మోసిన ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చంద్రమౌళి మాదిగ**



టేకుమట్ల ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలుకటి పోషాలు మరణించగా విషయం తెలుసుకున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ మృతుడి కుటుంబాన్ని సందర్శించి వారి కుమారులైన ఎలుకటి సదానందం, ఎలుకటి పైడి లను పరామర్శించి, మనోధైర్యం కల్పించి, ఎమ్మార్పీఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుడి మృతికి గల కారణాలను వారి కుమారులను అడిగి తెలుసుకున్నారు. పోషాలు శవ యాత్రలో( పార్థివ దేహాన్ని) పాడెను ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు అంబాల చంద్రమౌళి మాదిగ మోసారు. శవయాత్ర కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, రామ్ రామ్ చందర్ మాదిగ, రేణి కుంట్ల సంపత్ మాదిగ, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి



**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో..**

**కేసముద్రం,ఆగస్టు 23, మేజర్ న్యూస్ (సూర్య):**
విద్యార్థుల మేధస్సును వెలికి తీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గిరిజన బాలికల జూనియర్ కాలేజ్, కల్వల జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థినీ,విద్యార్థుల మేధస్సును వెలికి తీయడానికి నూతన టెక్నాలజీ ఉపయోగించి, సబ్జెక్టుల వారిగా విద్యా బోధనలు అందించుటకు ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన డైట్ మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించాల న్నారు.సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి, ఉపాధ్యాయ వృత్తి అని, ప్రతి ఒక్కరు విద్యాసంస్థల నుండి భావి భారత పౌరులుగా బయటకి వస్తారని, అందులో కీలకపాత్ర ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ద్వారా పిల్లలకు రుచికరమైన ఆహారం అందుతుందని, తద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉండి చదువులపై దృష్టి పెట్టడం జరుగుతుందని మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తుందని,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతులను ప్రభుత్వం కల్పించినందున ఉపాధ్యాయులు ఈ సాధనాల ద్వారా పిల్లల మేధస్సును వెలికి తీసి వారిని ప్రతి సబ్జెక్టు వారిగా సామర్థ్యాలను గుర్తించాలన్నారు.మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే సిబ్బంది తగిన జాగ్రత్తలు వహిస్తూ ఉండాలని, విద్యా సంస్థలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, మరుగుదొడ్లు,తరగతి గదులు, స్టోర్ రూమ్ తదితర ప్రదేశాల పరిసరాలను పరిశీలించారు.అభ్యసన సామర్థ్యాలను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మండలాల ప్రత్యేక అధికారులు ప్రస్తుతం జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమంతో పాటు అన్ని వసతి గృహాలను సందర్శిం రు చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేసన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల తహసీల్దార్ జి. వివేక్, ఎంపీడీఓ క్రాంతి, కల్వల జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## శివరాత్రి సోమనర్సయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**దేవరుప్పుల ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన శివరాత్రి సోమనర్సయ్య మృతి చెందగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో శనివారం శివరాత్రి సోమనర్సయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుమారుడు రాజుకు ధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా అధ్యక్షుడు కాసారపు ధర్మారెడ్డి దేవరుప్పుల గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య నాయకులు రెడ్డిరాజుల రమేష్ తోటకూరి పాండుకృష్ణ పల్లపు రవి జక్కుల గంగరాజు ఉప్పుల నరసయ్య వరికుప్పల సోమయ్య ఓర్సు ఎల్లయ్య శివరాత్రి ఎల్లయ్య ఓర్సు చరణ్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బొందయ్య గౌడ్ కు నివాళులర్పించిన చిలువేరు సమ్మి గౌడ్..

**కేసముద్రం,ఆగస్టు 23**




కేసముద్రం మండలం, ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మృతిచెందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ శనివారం బొందయ్య పార్తివదేహాన్ని సందర్శించి,పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి, కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## జానపద జన జాతర



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 23):**
హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ కోవిద సహృదయ ఫౌండేషన్ సహకారంతో కోవిద ఆర్ట్ అండ్ కల్చరల్ అకాడమీ మరియు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద జన జాతర కార్యక్రమానికి జనగామ జిల్లా ఓబుల్ కేశవాపురం గ్రామానికి చెందినటువంటి పగిడిపల్లి సుధాకర్ పంబాల కళాబృందం పాల్గొని కళా ప్రదర్శనను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాకారులు కూచన సుప్రీం జాజాల గోవర్ధన్ కందుకూరి మనోహర్ జాజాలస్వామి ఇమ్మడి రాజశేఖర్ ఇమ్మడి ఎల్లేష్ కాటం ప్రసాద్ పగిడిపల్లి నరేందర్ పాల్గొన్నారు ఈ కళాబృందాన్ని భాషా సాంస్కృతిక శాఖ వారు ఘనంగా సన్మానించడం జరిగనిది.

# శాంతియుతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**- పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకి రామ్ రెడ్డి**

**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**
గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి అన్నారు శనివారం పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో రాబోవు గణపతి నవరాత్రి ఉత్సవాల గురించి పాలకుర్తి మండలం లోని వివిధ గ్రామాల గణపతి ఉత్సవ కమిటీ సభ్యులతో మరియు ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించడం



జరిగింది.ఈ సందర్భంగా సీఐ జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రి ఉత్సవాలను కులమతాలకు అతీతంగా శాంతియుతంగా నిర్వహించుకోవాలని అన్నారు.వివిధ కుల సంఘాలు,గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు ముస్లిం మత పెద్దలతో తో కలిసి కమిటీ సభ్యులు అందరూ రాబోవు గణపతి ఉత్సవాలను ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా జరుపుకోవాలని,విధిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పోలీస్ పోర్టల్ లో తమ యొక్క కమిటీ వివరాలు,సభ్యుల వివరాలు,విగ్రహం ఎత్తు, కరెంట్ పర్మిషన్, నిమజ్జనం తేదీ,వాహనం యొక్క వివరాలు విధిగా నమోదు చేసి పోలీస్ శాఖ యొక్క పర్మిషన్ తీసుకోవాలని ఆయన కోరారు.రోడ్డుమీద వచ్చిపోయే వాహనాలకు ఆటంకం కలగకుండా మండపం వేసుకోవాలని, భక్తుల కోసం క్యూలైన్



వేయించాలని, ప్రతి మండపం దగ్గర రెండు బకెట్లో నీరు ఉంచుకోవాలని, రాత్రి సమయంలో ప్రతి మండపం దగ్గర విధిగా కమిటీ సభ్యులు ఉండాలని, పాయింట్ బుక్ పెట్టుకోని, పోలీస్ శాఖకు సహకరించి గణపతి నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా పూర్తిచేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ లు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి పోలీస్ సిబ్బంది, ముస్లిం మత పెద్దలు,గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ



**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా అన్న ప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. ఈ అన్న ప్రసాదం దాతలుగా మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు,చెన్నూరి వెంకటేశ్వర్లు,మంతెన విద్యాసాగర్, పూస్కూరి రాము, ల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదన్నారు. అన్నదానం కేవలం ఆహారాన్ని అందించడం కాదు, ఇది ఒక గొప్ప పుణ్యకార్యమని,అన్నదానం ద్వారా, మనం ఇతరులకు సహాయం చేసినప్పుడు, మనకు ఒక గొప్ప సంతృప్తి లభిస్తుంది.అన్నదానం చేయడం ద్వారా, మన గత కర్మలను తొలగించవచ్చని,అదేవిదంగా అన్నదానం స్వీకరించిన వారి ఆశీర్వాదాలు మన జీవితంలో సానుకూలతను తీసుకువస్తాయి.అన్నదానం ద్వారా, ఇతరులకు ఆహారం అందించడం ద్వారా, వారికి జీవితాన్నిచ్చే అవకాశం లభిస్తుందని వారన్నారు ప్రతి నెల అమావాస్య రోజు పాలకుర్తి మండల కేంద్రంలో ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,ఆవిరినేని పోతన రావు,అల్లాడి వాసవి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ (చౌడారం)లో పోక్సో చట్టం గురించి అవగాహన






**జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఆగష్టు 23):**

కేజీబీవీ జనగామ (చౌడారం)లో విద్యార్థినులకు జిల్లా న్యాయసేవా అధికార సంస్థ పోక్సో చట్టం,బాల్య వివాహాలై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్ మాట్లాడుతూ లైంగిక దాడి, అసభ్య పదజాలం వాడటం, అనుసరించటం లాంటివి జరిగినప్పుడు పోక్సో చట్టం ద్వారా ఎదుర్కోవాలని వివరించారు. అలాగే బాల్యవివాహ నివారణ చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు. పారా లీగల్ వాలెంటీర్స్ శేఖర్, జితేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ దూపం రాణి ఉపాధ్యాయినులు కొట్టె శ్రీలత, జి.స్వప్న, జి.సుచిత, కె. భాగ్యలక్ష్మి, యస్. భాగ్యలక్ష్మి, రజిని, ఎం.శ్రీలత మిగతా ఉపాధ్యాయినుల బృందం 10 వ తరగతి, ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేటలో లో ఘనంగా శ్రీకృష్ణ పల్లకి ఉత్సవ ఊరేగింపు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 23):** శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో ప్రబోధ సేవాసమితి – హిందూ జ్ఞాన వేదిక – త్రైత సిద్ధాంతం జనగామ కమిటీ సభ్యులు కొన్నే ఉపేందర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలోనిర్వహించబడుతున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం రోజు పల్లకి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి నుండి నేటి వరకు పందిరిలో పూజలు అందుకున్న శ్రీకృష్ణ భగవానులవారు పల్లకిలో ముస్తాబై భక్తుల కోలాటాల మధ్యల ,సన్నాయిల తో , భగవద్గీత శ్లోకాలతో, జయ ద్వానాల మధ్యల బచ్చన్నపేట మెయిన్ రోడ్, మరియు పురావిధుల గుండా స్వామివారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం "మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు

అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది.. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు.. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం.. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి – అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది..".



"(జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలి)" ఈ కార్యక్రమంలో జనగామ,చేర్యాల, భువనగిరి, కమిటీల అధ్యక్షులు, సభ్యులు దేవేందర్, శ్రీనాథ్, ఉపేందర్ , లింగస్వామి, యాదగిరి,శంకర్, ఎదునూరి రాజు,పాండు, లావణ్య,కవిత,నాగ లక్ష్మి, లత, సావిత్రి, రామ, శ్రీవాత్సవ్, శ్రీవిద్య, పాండు, బచ్చన్నపేట గ్రామ ప్రజలు, వాణి స్కల్, రామకృష్ణ స్కల్, తుమ్మబలా ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

# వ్యవసాయం సులభతరం చేసుకోవడానికి నానోయూరియా దోహదపడుతుంది

**- మండల వ్యవసాయ అధికారి యాస్మిన్**

**నిబంధనలు అనుసరించకుండా యూరియా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం**

**- తహసిల్దార్ చందా నరేష్**

**నెల్లికుదురు ఆగస్ట్23 మేజర్ న్యూస్(సూర్య)**

వ్యవసాయం సులభతరం చేసుకోవడానికి నానోయూరియా దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి అన్నారు.శనివారం మండలంలోని ప్రైవేట్ ఆగ్రో రైతు సేవ కేంద్రాలు, ఫాక్స్ సీఈఓ లకిరైతు వేదికలో తహసిల్దార్ నరేష్, మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ నిబంధనల ప్రకారం విక్రయాలు జరపాలని డీలర్లకు అవగాహన కల్పించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ యూరియా లోడ్ వచ్చిన వెంటనే సమాచారం అందివ్వాలని, నాణ్యమైన ఎరువులను విక్రయించాలని, రైతులను మోసం చేసే ప్రయత్నాలుఏఒక్కరుచేసినఊరుకునేది లేదని అన్నారు. సమాచారం ఇవ్వకుండా స్వతహాగా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని,సాధారణ యూరియాతో పోలిసే_నానోయూరియా నేరుగా పంటపై పిచికారి చేయవచ్చని, దాని ప్రభావం సుమారు పదిరోజుల వరకు ఉంటుందని అన్నారు.ఎరువులకు సంబంధించిన సమాచారాన్ని నోటీస్ బోర్డుల ద్వారా రైతులకు తెలియ జేయాలని,రోజువారి స్టాక్ బోర్డులను,స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని అన్నారు. మీ దగ్గరకు వచ్చిన రైతులకు స్వతహాగా కొంచెం అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా బస్తాలు ఆధార్ కార్డు తో కాకుండా పట్టా పాస్ బుక్కులు తీసుకొచ్చిన వారికిఏ ఈ ఓ ఇచ్చిన టోకెన్ల ద్వారా ఇవ్వాలని అన్నారు.ఈకార్య క్రమంలో ఏఈఓవల్లమాలప్రవీణ్, పిఎసిఎస్ సిఈఓలు పులిసుభాష్, శ్రీనివాస్,కత్తుల వెంకన్న, వివిధ ఫెర్టిలైజర్ దుకాణాల యజమానులు పాల్గొన్నారు.



# పాలకుర్తి లో నవభారత సాక్షరతా కార్యక్రమం



**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**

పాలకుర్తి మండల కేంద్రంలో నవభారత సాక్షరతా కార్యక్రమం ఉల్లాస్ మండల స్థాయి శిక్షణ కార్యక్రమం లో పాలకుర్తి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో భాగంగా మండల విద్యాధికారి పోతుగంటి నర్సయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలోజిల్లా లైసెన్ అధికారి విజయ్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులు అందరు కూడా ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.15 సంవత్సరముల పైబడిన నిరక్షరాస్యులు అందరికీ ఒక అవకాశం గా భావించాలని ఆయన వివరించడం జరిగింది. మండల రిసోర్స్ పర్సన్ గా ఎన్ శ్రీనివాస్, ఆర్ క్రాంతి కుమార్ లు నియమితులయ్యారు.ఈ సమావేశం లో పాలకుర్తి మండలంలోని ఉపాధ్యాయ సిబ్బంది, పాలకుర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రమేష్, టాస్ ఇంచార్జ రవి పాల్గొన్నారు.

# అభివృద్ధి జాతర కాదు పాలకుర్తి పాతర..

- కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కోసమే నూతన శిలాఫలకాలు
- బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్



**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ లబ్ధి పొందడానికి...స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో మాజీ మంత్రి దయాకర్ రావు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తిచేసిన భవనాలు, బ్రిడ్జిలకి రంగులు వేసి అభివృద్ధి జాతర అని ప్రచారం చేయడం దుర్మార్గంగా భావిస్తున్నామని పాలకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకులను ప్రజలు గమనిస్తున్నారు. వారు చేసిన అభివృద్ధి పాలకుర్తిలో శూన్యమని,గతంలో కెసిఆర్, దయాకర్ రావు పాలకుర్తికి వేలాది కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశారు.2021లో ముత్తారం హెల్త్ సెంటర్ రూ 20 లక్షలు, 2021లో ముత్తారం బ్రిడ్జికి రూ 2.80 కోట్లు, 2021లో విస్నూర్ హెల్త్ సెంటర్ కు రూ 20 లక్షలు, పాలకుర్తి మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంకు 2021లో రూ 25 లక్షలు, ఆ నిధులు సరిపోకపోవడంతో అదనంగా రూ 10 లక్షలు, చెన్నూరు జేకే తండా రోడ్డుకు రూ 1 కోటి, వల్మీడీ నుండి తీగారం గ్రామానికి రోడ్డుకు రూ 2.25 కోట్లు మంజూరు చేసిన ఘనత మాజీ మంత్రి దయాకర్ రావు దె అని అన్నారు.పాలకుర్తిలో మహిళా సమైక్య భవనకు రూ 2 లక్షలతో పెయింటింగ్ వేసి ప్రారంభోత్సవాలు చేసుకోవడం దుర్మార్గంగా భావిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులతో నిధులు తెస్తున్నట్లు ఫోటోలు దిగుతున్న ఇప్పటి వరకు రూపాయి రావడం లేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సీతక్క మంత్రి అయ్యాక పాలకుర్తి రావాల్సిన నిధులు రూ 50 కోట్లు ములుగు నియోజకవర్గానికి తీసుకువెళ్లారని, వాటిపై స్థానిక ఎమ్మెల్యే యశస్విని దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.మాజీ మంత్రి దయాకర్ రావు పాలకుర్తికి మంజూరు చేసిన నిధులను మంత్రి సీతక్క ములుగు తీసుకువెళుతుందని చెప్పారు.అదేవిదంగా ఎరువుల కోసం రైతులు గోసపడుతున్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయలేదని, మహిళలను కోటీశ్వరులను చేయడం కాదు..ఎన్నికల్లో ఇచ్చిన గ్యారెంటీల మేరకు మహిళలకు నెల నెల రూ 2500, పెళ్లి చేసుకున్న ఆడపడుచులకు తులం బంగారం ఇవ్వాలని నవీన్ సూచించారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు జరుపుల బాలునాయక్, మాజీ సర్పంచ్ లు కత్తి సైదులు,నకీర్త యాకయ్య,నాయకులు కమ్మగాని నాగన్న,కటారి పాపారావు,లాకావత్ వెంకట్ నాయక్,కొల నారాయణ, ఘనపురం సురేష్, చింతకింది ఉపేందర్,కీర్తి రాజ్ కమల్, పొడిశెట్టి సురేష్,లాకావత్ సురేష్ నాయక్, మహ్మద్ రాజ్ మహ్మద్,ఉప్పల సాయి,గ్యార అంజయ్య, ఎల్లయ్య,కొమురయ్య, సాయి కుమార్,సిద్దార్థ,సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ నినాదాలతో మార్మోగిన విద్యార్థి దళం

- మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ నిర్మించాలి
- ఎస్.ఎఫ్.ఐ జిల్లా,కార్యదర్శులు గందసిరి జ్యోతి బసుపట్ల మధు
- మండలకేంద్రంలో ఎస్టిగర్ల్స్ హాస్టల్ నిర్మించాలి



**నెల్లికుదురు ఆగస్ట్ 23 మేజర్ న్యూస్(సూర్య)**

మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీకళాశాల నిర్మించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి బసుపట్ల అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లాకమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వందలాది మందివిద్యార్థులతో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని భారీర్యాలీ నిర్వహించారు. అనంతరంవారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పేరుకుపోతున్నాయని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రి లేరనివిమర్శించారు. దాంతోపాటు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలోవిద్యార్థులకు కనీసమౌలిక సదుపాయాలు లేవని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగే విద్యార్థి వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పెండింగ్ స్కాలర్షిప్ మరియు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యాత్రబృందం సభ్యులు ఎండిఅమీర్, గుండ్లరాకేష్,శృతి,మహేష్, ఆకాష్, అజీజ్ సమీర్,కొడవండ్ల ఉదయ్,పవన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతి ఇందిరమ్మ ఇల్లుకి ఇంకుడు గుంత నిర్మించుకోవాలి

- ఎంపీడీవో సింగరపు కుమార్

**నెల్లికుదురు ఆగస్టు23 మేజర్ న్యూస్(సూర్య)**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇందిరమ్మ ఇండ్లలోప్రతి ఇంటి నిర్మాణంలో ఇంకుడు గుంత తప్పకుండా నిర్మించుకోవాలని ఎంపీడీవో సింగారపు కు మార్అన్నారు. పనులజాతరలో భాగంగా శనివారం మండలంలోని బడితండా, నెల్లికుదురు గ్రామాలలో ఎంపీడీవో సింగరప ుకుమార్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రాని మండలంలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యం ఏదో ఒక పనితో వస్తున్న ప్రజలకు ముఖ్యంగా మహిళలకు మూత్రశాలలు లేకఅవస్థలు పడుతున్నారని, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు స్థలాన్ని ఎంపిక చేసామని, బడితండాలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో ఇంకుడు గుంతలు నిర్మించాలని ఇందిరమ్మ ఇండ్లనిర్మాణాన్ని పర్యవేక్షించినట్లు తెలిపారు. ఇంకుడు గుంతలతో భూగర్భజలాలు ఎండిపోకుండా మనవంతు కృషిచేయాలని అన్నారు.మండలంలో మొత్తం 563 ఇందిరమ్మ ఇండు మంజూరయ్యాయని, బేస్మెంట్ లెవెల్ లేచిన 150 ఇండ్లకు డబ్బులు వచ్చాయని, 253 ఇండ్లు బేస్మెంట్ పూర్తిచేసుకున్నయని, ఇందిరమ్మ ఇండ్లలో ఇంకా 68 ముగ్గుపోయినివి ఉన్నాయని అన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు వేదరాజేష్,గణేష్, తదితరులు ఉన్నారు.

# వైభవంగా లక్ష్మీనరసింహస్వామి జాతర

- గుట్టపై స్వామిని దర్శించుకున్న భక్తులు





**భీమదేవరపల్లి, ఆగస్టు 23(మేజర్ న్యూస్ సూర్య):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రత్నగిరి గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి జాతర వైభవంగా సాగింది. ప్రతి యేడు శ్రావణమాసంలో ఈ జాతరను నిర్వహిస్తారు. రత్నగిరిలోని గుట్టపై వెలసిన లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం శనివారం భక్తులు బారులు తీరారు. కోరిన కోర్కెలు తీరుస్తూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు కొంగుబంగారంలా నిలుస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గుట్టపైకి ఎక్కి గుహలో కొలువుదీరిన స్వామిని దర్శించుకున్నారు. దీంతో గుట్ట పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. స్వామివారిని దర్శించుకున్న అనంతరం గుట్ట శిఖరం వద్ద ఉన్న దీపంలో భక్తులు నూనె పోశారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ గుట్ట పైకి ఎక్కి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి ఆధ్వర్యంలో డా. రుబీనా ఉచిత ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ పర్యవేక్షణలో వంగర, ముల్కనూర్ ఎస్ఐ లు దివ్య, రాజు, పోలీస్ సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

# ప్రమాద రహిత సమాజం కోసం విద్యుత్ అవగాహన సదస్సు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 23):-** జనగామ నర్మెట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాల్గవ శనివారం “నో బ్యాగ్ డే” సందర్భంగా విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ప్రత్యేక విద్యుత్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం వేణుబి అధ్యక్షత వహించారు. విద్యుత్ శాఖ తరపున టీజీనపీడీసీల్ నర్మెట్ట శాఖ పాము సుధాకర్, అసిస్టెంట్ ఇంజనీర్, రాజు, సబ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన భూక్య బాలునాయక్, లైన్ ఇన్స్పెక్టర్ , విద్యార్థులను స్థానిక విద్యుత్ ఉపకేంద్రం సందర్శన చేయించి, విద్యుత్ తయారీ నుండి వినియోగం వరకు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో వివరించారు. విద్యుత్ వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలను, ముఖ్యంగా పండుగ సీజన్‌లో వినాయక మండపాలు, నవరాత్రి ఉత్సవాల సమయంలో పాటించాల్సిన భద్రతా సూచనలను సరళంగా, ఆసక్తికరంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సరైన ఉదాహరణలతో సమాధానాలు ఇస్తూ, వారిలో సురక్షిత విద్యుత్ వాడకం పై చైతన్యం పెంచారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ తరుపున జన్ను. స్వామి లైన్ ఇన్సిపెక్టర్. కిష్టయ్య (లైన్ మెన్), డి. సురేష్ (అసిస్టెంట్ లైన్మెన్), శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు. రాజ్య లక్ష్మి. ఆంజనేయులు, వేణుమాధవ్, శ్రీదేవి, సంధ్యా రాణి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులలో శ్రద్ధ, ఆసక్తి, ఉత్సాహాన్ని రేకెత్తించింది. బాలు లైన్ ఇన్సిపెక్టర్ గారుమాట్లాడుతూ, “ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులలో సమాజ పట్ల బాధ్యత, ప్రమాద నివారణ చైతన్యం, సురక్షిత జీవనశైలి వైపు దారి చూపుతాయి” అలాగే అత్యవసర సమయం లో 1912 టోల్ ఫ్రి నెంబర్ కోసం సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. అలాగే “వినాయక మండపాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విద్యుత్ భద్రతా సూచనలను వివరించే అవకాశం లభించింది” అని అన్నారు. వినాయక చవితి సందర్భంగా తాత్కాలిక మండపాలలో విద్యుత్ వాడకం ఎక్కువగా ఉండే కారణంగా, భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలని విజ్ఞప్తి చేశారు

# స్థానిక సమస్యలపై నిరంతర పోరుకు బీజేపీ సిద్ధం



**కేసముద్రం,ఆగస్టు 23:** కేసముద్రం మండల కేంద్రంలోని లక్ష్మీ సాయి గార్డెన్ లో శనివారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీజేపీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపీటీసీ మదన్ నాయక్ ఈ సందర్భంగా మదన్ నాయక్ మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాల పేరిట ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దోచుకుంటే,దాదాపు 18 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ప్రజా సమస్యల మీద బిజెపి రాష్ట్రంలో అనేక ఉద్యమాలు చేపట్టి,కెసిఆర్ ను గద్దె దించడంలో ప్రధాన పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసముద్రం మండలంలో ఉన్న గ్రామాలలో ఇలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అన్ని స్థానిక సంస్థలకు సరైన సమయంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల గ్రామ పంచాయతీలకు రావలిసిన కోట్లాది రూపాయల కేంద్ర నిధులు మురిగి పోయి గ్రామిణ అభివృద్ధి కుంటు పడుతున్నదని, వెంటనే అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేసారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యకర్తలు పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం కేసముద్రం తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కేసముద్రం మండలం లోని వివిధ గ్రామలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భముగ బిజెపి మండల అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గత వారం పది రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని వివిధ తండాలు,గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించిందని ఆరోపించారు. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో బురదమయంగా మారి సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో పారిశుద్ధ్యం,నీటి సరఫరా సరైన రోడ్డు, రవాణ, విద్యుత్ ,మంచినీరు వంటి సౌకర్యాలు కల్పించాలని, భారీ వర్షాల కారణంగా ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా గ్రామాలలో పేరుకు పోయిన మురుగు నీరును తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించి అంటువ్యాధులు ప్రబలకుండా నివారిం చాలని ఆయన కోరారు. గ్రామాల్లో ప్రజల పై కోతులు,కుక్కల దాడులు పెరిగి అనేక మంది తీవ్ర గాయాల పాలైనారని, కోతులు కుక్కలు దాడి నుండి ప్రజలను కాపాడాలని కోరారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పోదిల నరసింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు బోగొజు నాగేశ్వర చారి,ఉపేందర్ , మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి ,నాగరబోయిన చంద్రకళ, కార్యదర్శి జాటోత్ నరేష్ ,మాల్యాల రాములు, పూర్ణకంటి భాస్కర్ , బండి వెంకన్న , శ్రీను ,రమేష్ నాయక్ , సురేష్ నాయక్ ,మంగ వెంకన్న, భుక్య విజయ్ , జంగిటి అనిల్ ,సింగంశెట్టి మధుకర్ , పరకాల మురళీ మైనారిటీ మోర్చా నాయకుడు మహమ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరతకు,రైతుల కష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణం

## - బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 23** కాంగ్రెస్ ప్రభుత్వం ఎరువుల సరఫరా విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల రైతులు ఇబ్బందుల్లో పడ్డారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాత గణేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు కష్టాలు తప్పడం లేదని,రైతు భరోసా,రుణమాఫీ హామీలతో పాటు,ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరవు ఏర్పడిందని ఆరోపించారు. వ్యవసాయం కోసం అప్పులు తెచ్చినా, కనీసం ఒక ఎరువుల బస్తా కూడా అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల లోటు ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని,ఇప్పటి వరకు కేంద్రం నుండి ఎంత యూరియా దిగుమతి చేశారో,బహిరంగ పర్చాలని డిమాండ్ చేశారు. మార్కెట్లో కేవలం రూ. 266కు దొరకాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ. 425కి రేటు పెరిగిందని,ఈ ధరల పెరుగుదలకు ఎవరు బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రజలను మోసం చేస్తూ బీఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీ కీ లేదని విమర్శించారు. నానో యూరియా తయారీ కంపెనీలు ఇచ్చే కమిషన్ లకు ప్రభుత్వం లొంగిపోయి,నానో లిక్విడ్ యూరియాను ప్రమోట్ చేస్తూ గుళికల యూరియాను నిర్లక్ష్యం చేశారన్నారు. నానో అమ్మకాలు పెంచడం కోసం వ్యవసాయ అధికారులతో రైతులకు పలు సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన చేశారని,నానో యూరియా అనుకున్న స్థాయిలో అమ్మకాలు జరగకపోవడంతో ప్రభుత్వం డిఫెన్స్ పడింది. నానో యూరియా సేల్స్ నమ్ముకొని,గుళికల యూరియా ఇండెంట్ కేంద్రానికి పెట్టకుండా ఆలస్యం చేసి,యూరియా కొరతకు కేంద్రమే కారణం అంటూ చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. దీనిపై ప్రశ్నించిన బిఆర్ఎస్ పార్టీపై అవాక్కులు,చేవాక్కులు పేలుతున్నారని విమర్శించారు. అధికారమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఆచరణ సాధ్యం కానీ హామీలను ఇచ్చి,కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ హయాంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. 6 గ్యారెంటీలో పేరుతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం,కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులతో పాటు లబ్దిదారులకు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడికి పోయిందని, ఆసరా పెన్షన్ లు నాలుగు వేలకు పెంచుతామని చెప్పి ఏమైందని ప్రశ్నించారు. వికాసం పథకం పేరుతో, కాంగ్రెస్. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ రుణాలతో స్వయంగా ఉపాధి కల్పించుకుందామని ఆశించిన యువత ఒక్కసారిగా నిరాశ నిస్పృహలో ఉన్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రైతులు,యువత తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# జీవో 28 పత్రాలు దగ్ధం చేసి ఉపాధ్యాయులు నిరసన



**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 23, మేజర్ న్యూస్(సూర్య):** మహబూబాబాద్ లోని బాలికల ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో సిపిఎస్ కు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన జీవో 28 పత్రాలు దగ్ధం చేసి ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ సిపిఎస్ఈయు జిల్లా అధ్యక్షుడు నాగముని మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం ఉద్యోగులను అభద్రతా భావానికి గురి చేసిందని ఈ విధానం వల్ల ప్రభుత్వానికి కూడా తీవ్రమైన నష్టం జరుగుతుందని ఈ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బాలాజీ కుమార్, హల్య, సత్యవతి మండల కమిటీ సభ్యులు, కిరణ్ కుమార్, శంకర్, సాయి కుమార్, శిరీష, రష్మిత, శిరీష, సృజన, లక్ష్మీ, పాల్గొన్నారు.

# సురవరం మరణం తెలంగాణ రాజకీయాలకు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**దేవరుప్పుల ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య):** సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి దేవరుప్పుల మండల కేంద్రంలో సీపీఐ నాయకులు శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా రైతు సంఘం నాయకులు బిల్లా తిరుపతిరెడ్డి సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు భావజాలానికి ఆకర్షితుడై ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా మొదలైన ఆయన ప్రస్థానం నల్గొండ లోక్ సభ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిర్వహించిన పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రైతులు, కార్మికుల పక్షాన బలంగా సూరవరం తన గళం వినిపించాలని, నల్లగొండ ప్రాంతంలో క్లోరోసిస్ కరువు పరిస్థితులపై పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు.



2012లో పాట్నాలో జరిగిన జాతీయ మహాసభల్లో ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడు దఫాలుగా సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తెలుగు నేతగా ఉన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలోనూ కీలక భూమిక పోషించారన్నారు. తన జీవితాన్ని కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితం చేసిన మహానుభావుడు అన్నాడు. ఈ కార్యక్రమంలో హమాలి సంఘం నాయకులు యాదగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీలందరికీ "ఆత్మీయ భరోసా" కల్పించాలి

## ఎమ్మార్వో మహేందర్ కు వినతి పత్రం అందజేత అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న



**పెద్దవంగర, ఆగస్టు 23, (సూర్య న్యూస్)** వ్యవసాయ కూలీలందరికీ "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా" పథకం అమలు చేయాలని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముంజంపల్లి వీరన్న అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో మహేందర్ కు అఖిల భారత ప్రగతిశీల కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పించాలని వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ సభ్యుడు చింత మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలలో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పి 18 నెలలు గడుస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయకపోవడం కూలీలందరు నష్టపోయారని, తూతూ మంత్రంగా కొంతమందికి మాత్రమే పథకం అమలు చేసి చేతులు దులుపుకున్నారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కూలీలందరికీ ప్రతి నెల 2000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వ్యవసాయ రైతు కూలీలందరికీ అమలు చేయకపోతే రానున్న రోజులలో భారీ స్థాయిలో ఉద్యమం చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సెప్టెంబర్ 10 న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామని ప్రతి ఒక్క వ్యవసాయ రైతు కూలీలు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు బిక్షం, యాకన్న, ఎల్లయ్య, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల మహా ధర్నాకు తరలి వెళ్లిన పాలకుర్తి ఉపాధ్యాయులు

**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**



ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రధాన డిమాండ్ తో ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లుల సాధనపై శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరుగుతున్న ఉపాధ్యాయుల మహా ధర్నాకు పాలకుర్తి ఉపాధ్యాయులు తరలి వెళ్లారు. ఉపాధ్యాయుల విశ్వాసాన్ని సర్కారు కూలిపోయిందని విద్యారంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రధాన డిమాండ్ తో ప్రభుత్వం పై పోరుకు ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నేతృత్వంలో శనివారం ఉపాధ్యాయులు చలో హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 20 నెలలు గడిచినప్పటికీ తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం ప్రదర్శిస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారి డిమాండ్ చేశారు. తరలి వెళ్లిన వారిలో జనగామ జిల్లా టీ.పి.టీ.ఎఫ్ ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్, జిల్లా స్టీరింగ్ కమిటీ భాద్యులు ఎండీ.షరీఫ్, వీరమళ్ళ బాబాయ్య, చిదురాల శ్రీనివాస్,దేవగిరి సూర్యప్రకాష్,కొండయ్య,తోట వెంకటేశ్వర్లు వెళ్లారు.

# ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని వచ్చిన సైనికులకు సన్మానం





**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 23** బయ్యారం మండల కేంద్రంలోని ముస్తఫానగర్ నివాసులు బండి.సురేష్ 17 మహర్ రెజిమెంట్,షేక్.అజహర్ 321 అట్లారి రెజిమెంట్ ఇద్దరూ భారత సైనికులుగా పనిచేస్తూ ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో పాల్గొని విజయవంతంగా మొదటి సారిగా స్వగ్రామం బయ్యారం విచ్చేసిన సందర్భంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ లో వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భగా భారత సైనికులను మహబూబాబాద్ రైల్వే స్టేషన్ మేనేజర్ కనక రాజు, శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ షేక్.మదార్, ఆర్పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, డోర్నకల్ హెడ్ కానిస్టేబుల్ షేక్.సైదులు సైనికులకు శాలువా కప్పి, పూల మాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆర్మీ రిటైర్డ్ సోల్జర్ సుమన్, ఖాసీం,మదార్,షమీర్, రహీం పాషా,యాకయ్య,సాజిక్ మీరా,అమర్,ఉపేందర్,సయ్యద్ పాషా, వారి మిత్రబృందం పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్స్ షాపులను తనిఖీ చేసిన పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి



**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలోని వివిధ పర్టీలైజర్స్,ఎరువుల షాపులను పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఈపిఓఎస్ నిల్వలు, భౌతిక నిల్వలు, ఫర్టిలైజర్ స్టాక్ రిజిష్టర్ లోని నిల్వలను చెక్ చేయడం జరిగింది. వచ్చిన యూరియా బస్తాల పంపిణి ని పరిశీలించారు. స్టాక్ బోర్డు, రిజిస్టర్, బిల్ బుక్స్,స్టాక్ నిలవలను రైతు వారీగా యూరియా కొనుగోలు వివరాలను పరిశీలించారు. యూరియా పంపిణీపై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఉదయాన్నే షాప్,లనుతెరవాలని.రైతులను ఇబ్బంది పెట్టకుండా యూరియా అమ్మకం జరగాలని అన్నారు. ఎరువులు తీసుకునే ప్రతి రైతుకు రసీదు తప్పక ఇవ్వాలని.రసీదు ఇవ్వకుండా, యూరియా అధిక ధరలకు అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ తనిఖీ లో పాలకుర్తి ఎస్సై లింగారెడ్డి ఉన్నారు.

# నానో యూరియాతో రైతులకు మేలు: ఏడిఏ అజ్మీరా పరశురామ్

**దేవరుప్పుల ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య):** నానో యూరియా వల్ల తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని పాలకుర్తి ఏడిఏ అజ్మీరా పరశురామ్ అన్నారు. శనివారం దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి దివ్య ఆధ్వర్యంలో ఏడీఏ రైతులకు నానో యూరియా పై క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నానో యూరియా మొక్కలలో పచ్చదనం, చురుకైన పెరుగుదల, పంట అభివృద్ధికి దోహదపడుతుందని తెలియజేశారు. తక్కువ ధరతో పాటు సులభంగా రవాణా చేసుకునే వీలుంటుందని, లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోను యూరియాలోను సమానమైన నత్రజని ఉంటుందని పైగా దీని రవాణా, నిల్వ ఉపయోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారం కూడా తగ్గిస్తుందని డిమాండ్ మేరకు యూరియా అందుబాటులో లేని పరిస్థితుల్లో నానో యూరియా



వినియోగమే కొరతకు పరిష్కారమని అన్నారు. అర లీటరు నానో యూరియా బస్తా యూరియాతో సమానమని పంటల దిగుబడిలో 8 శాతం అధికంగా వచ్చే అవకాశం ఉందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోలుకొండ ఏఈఓ సన మహావీన్ కోలుకొండ ఎరువుల దుకాణాల డీలర్లు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లీగల్ ఎయిడ్ క్లినిక్ సేవలను వినియోగించుకోండి జడ్జి శాలిని




**మహబూబాబాద్ ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో లీగల్ ఎయిడ్ క్లినిక్ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి షాలిని మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ లో మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి, ఆల్కహాలు మొదలైనటువంటి వాటికి అలవాటు పడిన వ్యక్తులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని సాధారణ పౌరులుగా తీర్చిదిద్దడానికి సహాయం చేస్తుందని, వ్యసనం ఒక తీవ్రమైన సమస్య అని దాని పరిష్కారం కోసం డి అడిక్షన్ సెంటర్ల సహాయం తీసుకోవడం చాలా ముఖ్యమని, డి అడిక్షన్ సెంటర్ అనేది వ్యసనపరులైన వ్యక్తులకు వృత్తిపరమైన సహాయం అందించే ఒక ప్రత్యేక కేంద్రం అని అన్నారు. ఇక్కడ వైద్యపరమైన ప్రక్రియల ద్వారా పదార్థాల వాడకాన్ని సురక్షితంగా ఆపివేస్తారు, వ్యసనం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించడం,పునరావాసంలో వ్యక్తిగత జీవితాన్ని తిరిగి పొందడానికి సహాయం చేయడం జరుగుతుందని, న్యాయ సేవధికార సంస్థ వైద్యశాల వారి సమన్వయంతో అన్ని విధాలుగా సహాకారం అందిస్తుందని ,ఈ అవకాశాన్ని జిల్లా కేంద్రంలోని పౌరులు ఉపయోగించుకోవాల్సిందిగా జడ్జి తెలియజేశారు. అనంతరం డా. జగదీష్ మాట్లాడుతూ వ్యసనానికి కారణమయ్యే పదార్థాల నుండి శరీరాన్ని సురక్షితంగా బయటపడేలా వైద్య పర్యవేక్షణలో చేస్తారన్నారు. వ్యసనంతో ముడిపడి ఉన్న మానసిక సమస్యలను పరిష్కరించడానికి కౌన్సిలింగ్, థెరపీలు నిర్వహిస్తారని, వ్యసనం వల్ల వచ్చే సామాజిక, ఆర్థిక, చట్టపరమైన సమస్యలను అధిగమించడానికి కూడా సహాయం అందిస్తామని, పదార్థాల వినియోగాన్ని పూర్తిగా ఆపివేసి, సాధారణ జీవితాన్ని గడపడానికి అవసరమైన నైపుణ్యాలను నేర్పి పదార్థ దుర్వినియోగాన్ని ఆపివేసి, వ్యసనపరులను సురక్షితంగా పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో కోర్టువారికి పూర్తి సహాయసహాకారాలు అందించి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.




## వీరభద్ర స్వామి నక్షత్ర దీక్ష విరమణలు



**భీమదేవరపల్లి, ఆగస్టు 23(మేజర్ న్యూస్ సూర్య):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి 27 రోజుల నక్షత్ర దీక్ష మాల విరమణలు వైభవంగా పూర్తి చేశారు. శనివారం వీరభద్ర స్వామి 27 రోజుల నక్షత్ర దీక్ష మాల విరమణ కార్యక్రమంలో భాగంగా స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి కోడెను కట్టి, పంచామృత రుద్రాభిషేకం నిర్వహించారు. విశేష పుష్పాలతో పుష్పార్చన నిర్వహించారు. అనంతరం మాల విరమణలో భాగంగా ఇరుముడితో నక్షత్ర దీక్ష స్వాములు కాలినడకన, వీరభద్రుడి నామస్మరణ చేస్తూ కొత్తకొండ గుట్ట పైకి వెళ్లారు. గుట్టపై ఉన్న స్వామి వారి ఆత్మ లింగాన్ని దర్శించుకుని, స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వాములు మాల విరమణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, గురుస్వామి మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు రాజయ్య, వినయ్ శర్మ, శ్రీకాంత్, సందీప్, శివకుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో లీడర్స్ కార్యక్రమం

**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 23):-**



జనగామ నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలోని విద్యార్థుల యొక్క నాయకత్వ లక్షణాలను వెలికి తీసే పనిలో భాగంగా ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థులకు ఎన్నికలను నిర్వహించి వారిలో గెలిచిన వారికి శనివారం పాఠశాలలో బాధ్యతలను అప్పగించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ జిల్లా ఎస్పై రాజేష్ పాల్గొని వారికి బ్యాడ్జెస్ ఇచ్చి వారిని అభినందించడం జరిగింది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థుల పై చాలాఉంది అని, విద్యార్థులు అన్ని విషయాలలో అప్ర మత్తులుగా ఉండాలని , సమాజానికి ఎనలేని కృషి చేయాలని ప్రసంగించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ బసాని శ్రీధర్ రెడ్డి పసంగిస్తూ నేటి బాలలే రేపటి పౌరులు అని పాఠశాల దశలోనే వారికి అన్ని విధాల విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు.దీనిలో పి.ఈ.టీ శ్రీధర్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా



**భీమదేవరపల్లి, ఆగస్టు 23(మేజర్ న్యూస్ సూర్య):** భీమదేవరపల్లి మండలంలోని రత్నగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ అన్నారు. శనివారం లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఎంతో చారిత్రక వైభవం కలిగిన ఈ దేవాలయం గత ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు. ఆలయాన్ని, గుట్ట పరిసర ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వచ్చే జాతరలోగా మెరుగైన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇందారం శ్రీనివాస శర్మ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## పోగొట్టుకున్న చరవాణి అందచేత..

**టేకుమట్ల ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రామకృష్ణాపూర్( టి ) గ్రామానికి చెందిన బొంపెల్లి గోవిందు గత కొద్ది రోజుల క్రితం తన మొబైల్ పోగొట్టుకున్నాడని, అట్టి మొబైల్ ను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా కనుగొని గోవిందుకు అప్పజెప్పినట్లు టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్ తెలిపారు. మండలంలోని ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్లు దొంగిలించబడిన, పడిపోయిన అట్టి విషయాన్ని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు చేసుకోవాలని, సెల్ ఫోన్ సంబంధించిన వివరాలతో పోలీస్ శాఖకు సమాచారమిచ్చినట్లయితే సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని సంబంధిత వ్యక్తులకు అందజేయడం జరుగుతుంది అని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ దాసరి సుధాకర్ సూచించారు.

# జీవో నెంబర్ 28 కు వ్యతిరేకంగా నిరసన



**మహబూబాబాద్ ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**
మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పెన్షన్ విద్రోహ జీవో నెంబర్ 28 కు వ్యతిరేకంగా జిల్లా కోర్టు ఎదురుగా రాజ్యాంగ ప్రదాత అంబేద్కర్ విగ్రహం ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు జేఏసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలుపరిచి రెండు లక్షల పై చిలుకు ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని గత ప్రభుత్వము మోసపూరిత కుట్రతో జీవో నెంబర్ 28 ను ఆగస్టు 23 2014న వచ్చినటువంటి అవకాశాన్ని రద్దు పరుస్తూ ఎటువంటి సంప్రదింపులు జరపకుండా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఉరితాడు బిగించి ఉద్యోగుల పట్ల శాపంగా మారినటువంటి అంశంపై ప్రస్తుత ప్రభుత్వము మేనిఫెస్టోలో పెట్టిన విధంగా పాత పెన్షన్ విధానాన్ని వెనువెంటనే అమలుపరిచి ఉద్యోగుల జీవితాలలో వెలుగు నింపి,వారి భవిష్యత్తును కాపాడాలని పెన్షన్ భిక్ష కాదు మా హక్కు అని రాష్ట్ర కార్యదర్శి ముబీన్ ప్రభుత్వానికి హెచ్చరించారు.జిల్లా కార్యదర్శి ఆవునూరు రవి మాట్లాడుతూ మోసపూరిత కుట్ర జరిపిన, ఉద్యోగులు ప్రభుత్వాన్ని నమ్ముకొని కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు అయిన తర్వాత ఎంతో నమ్మకంగా పాత పెన్షన్ విధానం వస్తుందని ఆకాంక్షిస్తున్న ఉద్యోగులకు ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేకుండా ప్రభుత్వం వ్యవహరించడం సరి అయింది కాదని ప్రభుత్వము ఉద్యోగుల పట్ల శాపంగా మారిన మహమ్మారిని తొలగించి ఉద్యోగ,ఉపాధ్యాయుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు లక్ష్మీకాంత్, బయ్యారం మండల అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, డోలి అనిల్ కుమార్,ఏం జితేందర్ రెడ్డి, సత్యనారాయణ, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్, వీరు నాయక్, చైతన్య, ప్రియ, నిరీక్షణ, బిక్షపతి, గడ్డం శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర బాలకృష్ణను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్.



**నర్సింహులపేట ఆగస్టు 23 సూర్య మేజర్ న్యూస్.**
అజ్మీర బాలకృష్ణను పరామర్శించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్. మండలంలోని పెద్దనాగారం గోప తండా గ్రామానికి చెందినఅజ్మీర బాలకృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది ఇటీవల కరెంట్ షాక్ కారణంగా రెండు చేతులు కోల్పోయినాడు అతనిని శనివారం వారి స్వగృహంలో పరామర్శించిన ధైర్యం చెప్పిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్.ఈ కార్యక్రమంలో అజ్మీరా హెూలీ, అజ్మీర లింగ్యా,అజ్మీర వంశి,అజ్మీర గోప,లావుడ్య శ్రీను,అజ్మీర రంగ,అజ్మీర ఏలుము,.బానోతు వెంకన్న,అజ్మీర మల్సూర్,బానోతు శక్రు,.అజ్మీర రవీందర్,అజ్మీర బిక్కు,బెల్లి లింగమల్లు,కొమ్ము మధు,కొమ్ము రఫీ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సహకరిస్తే బడి బాట నిర్మాణానికి సహకరిస్తా

### - డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్

**మరిపెడ,ఆగస్టు23, మేజర్ న్యూస్(సూర్య):**
22మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు దారి లేకపోవటం శోచనీయమని,రైతులు దారి ఇచ్చేందుకు ముందుకు వస్తే తన వంతుగా దారి నిర్మాణానికి సహకరిస్తానని డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ అన్నారు.శనివారం ఆయన మరిపెడ మండలంలోని యల్లంపేట శివారు మంచ్యా తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం వస్తే పిల్లలు కింద పడిపోయే ప్రమాదం ఉందని,అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి 4 ఫీట్ల రోడ్డును ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్



రెడ్డితో మాట్లాడి సమస్యను వివరించారు.ఆయన వెంట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర వీరభద్రం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెలోత్ సాయికుమార్,రాష్ట్ర కోశాధికారి గుగులోతు సూర్యప్రకాష్,కోర్ కమిటీ సభ్యులు ఎర్ర దిలీప్,శివ వర్మ, నేతలు రమేష్,ఎర్ర నితీష్,లేవి జియాన్ చరణ్, మురళి,విష్ణు,సాయి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సోమేశ్వర ఆలయంలో ఈనెల 26న హుండీ లెక్కింపు

**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**
శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 26న మంగళవారం ఉదయం 10:30 గంటలకు హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఆలయంలోని కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు.

## వినాయ చవితికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి

### - మరిపెడ తహసీల్దార్ కృష్ణవేణి, కమిషనర్ విజయానంద్



**మరిపెడ,ఆగస్టు 23,మేజర్ న్యూస్(సూర్య):**
వినాయక చవితి నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలని,వినాయ చవితికి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయటం జరిగిందని మరిపెడ తహసీల్దార్ కృష్ణ వేణి, మునిసిపల్ కమిషనర్ విజయానంద్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా అన్ని శాఖ అధికారుల సమీక్ష నిర్వహించారు.అనంతరం మాకుల పెద్ద చెరువు వద్ద నిమజ్జనం ఘాట్ పరిశీలించారు.సంబంధిత శాఖలకు పలు సూచనలు చేశారు.సమీక్షలో ఎస్ఐ బొలగాని సతీష్,ఆర్ఐ శరత్ చంద్ర,ఇరిగేషన్ ఏఈ సింధూ,విద్యుత్ ఏఈ పావని,మున్సిపల్ సిబ్బంది తదితరులున్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు



**పాలకుర్తి ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**
శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శనివారం పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిశాయి.ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాంతపూజలు విశేషాలంకరణ. శ్రీ సూక్త పూజా విధానము లలితా సహస్రనామ చండీ హవనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్ బాబు దంపతులు, అర్చకులు దేవగిరి లక్ష్మన్న,డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## జై వాసవి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ



**దేవరుప్పుల ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య):**
దేవరుప్పుల మండల కేంద్రంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగ ఇరుకుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వనమాల శ్రీనివాస్ కోశాధికారిగ యామ సంతోష్ కుమార్ శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో అమావాస్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్న అన్న ప్రసాద వితరణ గొప్పదని అన్నారు. పది మందికి అన్నప్రసాద వితరణ చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని ఆర్యవైశ్యుల సహకారంతో ప్రతి అమావాస్యకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు బుక్క రామయ్య బెలిదే నరసయ్య గజ్జి సోమయ్య శ్రీరంగం నరసయ్య శ్రీరంగం సందీప్ మాశెట్టి గౌతం సురేష్ మల్లికార్జున్ బుక్క శ్రీధర్ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

# దిగ్గజ కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

- సురవరం సుధాకర్ రెడ్డి మరణాన్ని చింతిస్తూ ఎర్రజెండా అవతనం
- దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి సురవరం సుధాకర్ రెడ్డి
- సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్



**మహబూబాబాద్ ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**

భారత కమ్యూనిస్టు పార్టీ దిగ్గజ అగ్ర వామపక్ష మేధావి సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందగా శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మహబూబాద్ జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించి,పూలు చల్లి రెడ్ సెల్యూట్ తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ మాట్లాడుతూ సురవరం సుధాకర్‌రెడ్డి 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించారన్నారు. ఆయన తండ్రి వెంకట్‌రామ్‌రెడ్డి. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి స్వయాన సుధాకర్‌రెడ్డికి పెదనాన్న అవుతారనీ,వారి కుటుంబం కంచుపాడు గ్రామానికి వలస వెల్లిందన్నారు. కర్నూల్‌లో ఉస్మానియా డిగ్రీ కాలేజీలో బిఎ చదివే సమయంలో ఆయనకు విద్యార్థి ఉద్యమాలతో సంబంధాలు ఏర్పడగా ఎఐఎస్‌ఎఫ్‌లో చేరారనీ తెలిపారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలపై తీవ్ర పోరాటాలు చేసి రాటుదేలారనీ,అనంతరం పార్టీ ఆదేశాల మేరకు విశాలంధ్ర విలేకరిగా హైదరాబాద్‌కు వచ్చారనారు. ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజీలో ఎల్‌ఎల్‌బి అడ్మిషన్ తీసుకొనిఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా, అనంతర కాలంలో ఎస్‌ఎఫ్, వైఎఫ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారనీ, జీవిత సంగ్రహం ఎఐఎస్‌ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వం స్థానం నుండి అఖిల భారత స్థాయి విద్యార్థి, యువజన సమాఖ్యల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల బాధ్యతల్లో రాణించిన నాయకుడు సురవరం సుధాకరరెడ్డనీ ఆన్నారు. చక్కని వాగ్ధాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ. గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్. సిపిఐ 9వ ప్రధాన కార్యదర్శి అని కొనియాడారు. విజయవాడలో జరిగిన ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర మహాసభలో సి.రాఘవాచారి అధ్యక్షునిగా, సుధాకరరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై కామ్రేడ్ చంద్రప్పన్, డి.రాజాలతో కలిసి ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారనీ, విద్యార్థిగా ఉన్నప్పటి నుండి అనేక ఉద్యమాల్లో,పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసినప్పుడు కలకత్తా, ఢిల్లీ, లక్నో, తదితర జైళ్లలో శిక్షలనుభవించారనీ, రాష్ట్రానికి తిరిగి వచ్చి పార్టీ నిర్మాణంలో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తూ కర్నూలు జిల్లా, నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలో, మహబూబ్‌నగర్ జిల్లా పెద్దకొత్త పల్లి మండలంలో, మెదక్ జిల్లా సంగారెడ్డిలో పాటియాల రాజా భూముల ఆక్రమణ పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ ఛార్జీల పెంపుదల వ్యతిరేక ఉద్యమానికి నాయకత్వం వహించారనీ, ఆ సమయంలో పోలీసు కాల్పులు జరుగగా ముగ్గురు యువకులు మరణించారు. గుర్రాలతో తొక్కించడంతో ఆయన గాయపడ్డారు. హత్యానేరం పేర కామ్రేడ్ సుధాకరరెడ్డితోపాటు ఇంకా అనేకమందిపై తప్పుడు కేసులు పెట్టారు. ప్రాజెక్టుల కోసం పదిరోజులు పాదయాత్ర నిర్వహించారు. విశాలాంధ్ర విజ్ఞాన సమితి గవర్నింగ్‌బాడీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకవర్గ సభ్యులుగా, 'యువజన' మాసపత్రిక, 'యూత్ లైఫ్' మాసపత్రిక, 'న్యూ జనరేషన్' వారపత్రికలకు సంపాదకునిగా వ్యవహరించారు. 'ఆంధ్రప్రదేశ్ దర్శిని' ఎడిటోరియల్ బోర్డ్ సభ్యునిగా పనిచేశారు. 1995 ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శిగా, 1997 కార్యదర్శిగా పనిచేశారు. నల్లగొండ లోక్‌సభ నియోజకవర్గం నుండి 1998 తిరిగి 2004 సంవత్సరాల్లో ఎంపిగా పనిచేశారు. 2004 యుపిఎ ప్రభుత్వ హయాంలో కార్మిక శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం చైర్మన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా అసంఘటిత కార్మికుల సంక్షేమ ముసాయిదా బిల్లును రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఐక్యరాజ్యసభ సాధారణ సమితి సమావేశాల్లో భారత పార్లమెంట్ తరుపున ప్రతినిధిగా వెళ్లారు. 2008 నుండి సిపిఐ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా పనిచేసిన తదుపరి 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయినారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మామిండ్ల సాంబలక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు వీరవల్లి రవి, నర్రా శ్రావన్, ఎండి ఫాతిమా, మేక వీరన్న, తోట రాజకుమారి, మంద శంకర్, గాదం శ్యాం ప్రసాద్ యాదవ్, తోట రమేష్,రాగం మల్లయ్య, బాదావత్ బాలాజీ, మెతుకు కుమార్, బాలు, బొమ్మగాని గణేష్ ,మైదం వెంకటేష్, వంగ రాజేష్, కందుకూరి షరీఫ్, నూకల సాయి, ఓం ప్రకాష్, ప్రసాద్ ఇతరులు పాల్గొన్నారు.

# రైతుల కోసం బేయర్ కొత్త ఇన్సెక్టిసైడ్ 'కామలస్'

**వరంగల్ , ఆగస్టు 23, (సూర్య)**

దేశంలోని ఉద్యానవన పంటలను కాపాడేందుకు బేయర్ చిన్న రైతుల ఖర్చు తగ్గించే కొత్త మందు ఇన్సెక్టిసైడ్ 'కామలస్'ను విడుదల చేసింది. రైతులు పంట సాగులో అత్యధికంగా ఎదుర్కొంటున్న సమస్య ఆకు, కాయ తొలిచే మరియు రసం పీల్చే కీటకాలు. వీటి కారణంగా దిగుబడి తగ్గిపోవడమే కాకుండా పంట నాణ్యతకు కూడా నష్టం కలుగుతుందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా మార్కెట్లో లభిస్తున్న మందులు మొదట్లో బాగానే పనిచేస్తాయి. కానీ కొద్ది రోజుల్లోనే వాటి ప్రభావం తగ్గిపోవడం వల్ల రైతులు పదే పదే స్ప్రే చేయక తప్పదు. దీని వలన రైతుల ఖర్చులు పెరుగుతాయి. ఈ నేపథ్యంలో బేయర్ కంపెనీ కొత్తగా విడుదల చేసిన 'కామలస్' ప్రత్యేక లక్షణాలతో రైతులకు ఉపశమనం కలిగించనుందని అధికారులు చెబుతున్నారు. దీనిలో ఉన్న ద్వంద్వ-తరహా చర్య కీటకాలను తక్షణమే నియంత్రించడంతో పాటు మొక్కను లోపల నుంచే రక్షించే సామర్థ్యం కలిగి ఉందని వివరించారు. ముఖ్యంగా టమోటా, వంకాయ, మిరపకాయ, క్యాబేజీ, బెండకాయ వంటి పంటలు వేసే రైతులకు ఇది ఉపయోగపడుతుంది. ఆగస్టు 2025 నుంచి పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా 11 రాష్ట్రాల్లో ఇది అందుబాటులోకి రానుంది. రైతుల ఖర్చులను తగ్గించడమే కాకుండా, పంట నాణ్యతను పెంచే దిశగా కామలస్ కీలక పాత్ర పోషిస్తుందని బేయర్ భారత క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు పేర్కొన్నారు. "దేశంలో కూరగాయల వినియోగం పెరుగుతున్న తరుణంలో, రైతులు సరైన దిగుబడులు సాధించడమే కాకుండా నాణ్యమైన ఉత్పత్తిని మార్కెట్‌కి అందించాలి. దీని ద్వారా దేశ ఆహార భద్రతతో పాటు ఎగుమతి అవకాశాలు కూడా పెరుగుతాయి" అని ఆయన చెప్పారు.




# మైనర్ బాలుడి పట్ల అఘాయిత్యం జరిగినా పోక్సో కేసు వర్తిస్తుంది

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ**




**మహబూబాబాద్ ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**

లైంగిక అఘాయిత్యం మైనర్ బాలుడి పట్ల జరిగినా పోక్సో చట్టం కింద కు వస్తుందని మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. జిల్లాలో ఫోక్సో కేసుల నమోదు, విచారణ తదితర అంశాలని చర్చించటానికి జిల్లా స్థాయి అధికారుల సమావేశం శనివారం న్యాయ సేవ సదన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ సాధారణంగా మైనర్ బాలికల పట్ల లైంగిక అఘాయిత్యం జరిగితేనే ఫోక్సో చట్టం వర్తిస్తుందని అపోహ సమాజంలో ఉందని, 18 సంవత్సరాల లోపు వయసున్న బాలబాలికల పట్ల జరిగిన లైంగిక నేరాలన్నీ కూడా ఫోక్సో చట్టపరిధిలోకే వస్తాయని ఉద్ఘాటించారు. పోక్సో చట్టము, భారతీయ న్యాయ సంహిత ల మధ్య తేడా వివరిస్తూ న్యాయమూర్తి భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేసినట్లయితే నేరాన్ని నిరూపించవలసిన బాధ్యత ప్రాసిక్యూషన్/ పోలీసులపై ఉంటుందని ఫోక్సో చట్టం ప్రకారం నేరం తాను చేయలేదని ముద్దాయి నిరూపించుకోవాల్సి ఉంటుందన్నారు. పిల్లలకు సంబంధించి ప్రభుత్వం ఏ చట్టం చేసినా బాలలందరూ మంచి వాతావరణంలో పెరగాలి అన్నదే వాటి ఉద్దేశమని అన్నారు. బాలల వయస్సును నిర్ధారించడానికి విద్యాసంస్థలు ఇచ్చిన ధ్రువీకరణ పత్రం లేదా జనన ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఒకవేళ ఈ రెండు అందుబాటులో లేనట్లయితే వైద్యులు ఇచ్చిన ధ్రువీకరణ పత్రాన్ని ప్రామాణికంగా చట్టం అంగీకరిస్తుందన్నారు. బాలల పట్ల లైంగిక నేరం జరిగినట్లు తెలిసినప్పటికీ పోలీసులకు ఫిర్యాదు చేయని వ్యక్తి కూడా ఈ చట్ట ప్రకారం శిక్షార్హుడే అని తెలిపారు. పోక్సో కేసులలో బాధితులకు చట్టం నిర్దేశించిన ప్రమాణాల మేరకు బాధిత నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. సీనియర్ సివిల్ జడ్జ్, న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎస్. శాలిని మాట్లాడుతూ ఫోక్సో చట్టము, బాల్యవివాహాల నిరోధక చట్టాల పట్ల విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో కూడా వివిధ రకాల చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె వెంకటయ్య, బాలల సంక్షేమ మండలి అధ్యక్షురాలు నాగ వాణి,సభ్యులు డానియల్, అశోక్, జిల్లా బాలల సంరక్షణ అధికారి నరేష్, సఖి భరోసా బాల రక్షాబంధన్ కు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

**కాజీపేట ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య)**



హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని దర్గా కాజీపేట ప్రాంతానికి చెందిన శ్రీలేఖ బలవత్ మరణానికి పాల్పడింది. వివరాల్లోకి వెళితే చింతకింద లలిత మురళి దంపతులకు ఇద్దరు కుమార్తెలు వారిలో మొదటి కుమార్తె శ్రీలేఖ రెండవ కుమార్తె మాలశ్రీ. పెద్ద కుమార్తె శ్రీలేఖకు దర్గా కాజీపేట ప్రాంతానికి చెందిన చాడ శ్రావణ్ కుమార్ అనే యువకుడితో 2014 లో వివాహం జరిగింది. వీరి కాపురం కొంతకాలం సజావుగానే జరిగింది వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా గత కొన్ని రోజులుగా శ్రవణ్ కుమార్ శ్రీలేఖల మధ్యలో కుటుంబ సమస్యలపై గొడవలు మొదలయ్యాయి. ఆగస్టు 23 ఉదయం 5:30 గంటల ప్రాంతంలో తన కుమార్తె శ్రీలేఖ వారి ఇంట్లో ఫ్యాన్ కు కండువాతో ఉరి వేసుకుని చనిపోయినట్లుగా పొరుగు ఇంట్లో ఉంటున్న తీగల సంధ్య ఫోన్ చేసి తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వగా దర్గా కాజీపేట లోని తమ కుమార్తె ఇంటికి వెళ్లి చూడగా అప్పటికే ఆమె మరణించింది. తమ కుమార్తె మృతిపై అనుమానాలు ఉన్నాయని గత కొంతకాలంగా తమ కూతురు శ్రీలేఖ అల్లుడు శ్రవణ్ కుమార్ మధ్యలో గొడవలు జరుగుతున్నాయని తమ కూతురి మరణానికి ఈ గొడవలే కారణమని చింత గింజల లలిత మురళి కాజీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన కాజీపేట పోలీసులు ఫిర్యాదును స్వీకరించి విచారణ చేపట్టాం త్వరలోనే నిందితులను అదుపులోకి తీసుకొని బాధితులకు తగు న్యాయం చేస్తామని చెప్పారు.

# సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే 'ఉల్లాస్' లక్ష్యం



## - ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్ రెడ్డి

**దేవరుప్పుల ఆగస్టు 23 మేజర్ న్యూస్ (సూర్య):** సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ఉల్లాస్ లక్ష్యమని ఉల్లాస్ జిల్లా కోఆర్డినేటర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కామారెడ్డిగూడెం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో నవ భారత అక్షరాస్యత కార్యక్రమంపై మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఒక్కో ఉపాధ్యాయుడు, మండలంలోని అన్ని గ్రామాల గ్రామైక్య సంఘం సహాయకులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అక్షర వికాసం పాఠ్యపుస్తకాలను, బోధించే వాలంటరీ ఉపాధ్యాయుల కోసం మార్గదర్శి పుస్తకాలను, ఉల్లాస్ కరపత్రాలను అందజేశారు. మండలంలోని శిక్షణకు అర్హులైన వాలంటీర్లకు ఆగస్టు 26వ తేదీన గ్రామస్థాయి శిక్షణ కార్యక్రమాన్ని అన్ని గ్రామాలలో అందజేస్తామని ఎంఈవో జి. కళావతి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖలు సంయుక్తంగా ఉల్లాస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయన్నారు. సమాజంలోని అందరికీ జీవితకాల అభ్యాసాన్ని అందించడం, 15 ఏళ్ళు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాలను అందించడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య అవగాహన వంటి కీలకమైన జీవిత నైపుణ్యాలను అందిస్తుందని పేర్కొన్నారు. పాఠశాల విద్యను కోల్పోయిన లేదా నిరక్షరాస్యులైన పెద్దలను (15 సంవత్సరాలు, అంత కంటే ఎక్కువ వయస్సు గలవారు) 2027 సంవత్సరం నాటికి 100 శాతం అక్షరాస్యత లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. ఉల్లాస్ మొబైల్ యాప్ లో అభ్యాసకుల పురోగతిని అంచనా వేయడానికి ఎఫ్ఎల్ఎన్ఏటి (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్మెంట్ టెస్ట్) వంటి మూల్యాంకనాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. వంద శాతం అక్షరాస్యతను సాధించడం మనందరి లక్ష్యం అని త్వరలోనే 90 రోజుల బోధన కార్యక్రమం మొదలవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి. తిరుపతిరెడ్డి జి. సుహాసిని ఏపీఎం శోభ జి. రవీందర్ రెడ్డి బి. యాకస్వామి జి రామచందర్ ఎం. నరసింహులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో గెలుపే ధ్యేయంగా బారాస విస్తృత స్థాయి సమావేశాలు

## ముఖ్య అతిథులుగా బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు లేపాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి పాల్గొన్నారు

**ఆత్మకూరు ఆగస్టు 23, మేజర్ న్యూస్ (సూర్య):** శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట,నీరుకుళ్ల గ్రామాల్లో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జిల్లపెల్లి సుధాకర్ నీరుకుళ్ల గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వంగేటి వేణు అధ్యక్షతన,మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ గ్రామ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన,సంక్షేమ పథకాలు,ధర్మారెడ్డి చేసిన పనులు మాత్రమే కనిపిస్తున్నాయి అన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితులను చూసి స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలంటేనే రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పనిచేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల్లో బి ఆర్ ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి ఏ ఎం సి మాజీ చైర్మన్ లు బొళ్లబోయిన రవియాదవ్,కాంతాల కేశవరెడ్డి సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీగౌడ్ రెండు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ కార్యకర్తలు పాల్గొన్నారు.




# మృతుల కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

## - జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి





**కేసముద్రం,ఆగస్టు 23:** కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిల్లంచర్ల రామారావు సతీమని సమత ఇటీవల మృతిచెందారు. అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన ప్రముఖ వ్యాపారి బజరంగ్ ప్రసాద్ గోయల్ హైదరాబాద్ లోని అత్తాపూర్ లో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు, ధన్నసరి సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు, మహబూబాబాద్ జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి శనివారం హైదరాబాద్ వెళ్లి చిల్లంచర్ల రామారావు తోపాటు కుటుంబ సభ్యులను,అమన్ గోయల్ తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ మాజీ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ, బోడ విక్కితరాల వెంకన్న,సతీష్, తదితరులు ఉన్నారు.

# మధ్యాహ్నా భోజన కార్మికులకు చీరల పంపిణీ





**నడి కూడ ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య**

హుజురాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హనుమకొండ జిల్లా నడి కూడా మండలంలోని అన్ని 5 హై స్కూల్స్, 7అప్పర్ ప్రైమరీ స్కూల్స్, 13 ప్రైమరీ స్కూల్స్ లలో పనిచేస్తున్న 41 మంది మధ్యాహ్నా భోజన కార్మికులకు చీరలను ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల అభివృద్ధి అధికారి విమల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నా భోజనము వండేవారు చాలా పేదవారు సూచి, శుభ్రత పాటిస్తూ రుచికరమైనటువంటి ఆహారము పిల్లలకి అందిస్తున్నటువంటి వీరికి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు చీరలు అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి జయ,, ఉపాధ్యాయ బృందం మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చినటువంటి మధ్యాహ్నా భోజన కార్మికులు పాల్గొన్నారు

# సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి



**భీమదేవరపల్లి, ఆగస్టు 23(మేజర్ న్యూస్ సూర్య):** పేద ప్రజల కోసం, కార్మికులు కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి అని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ అన్నారు. అమరజీవి సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల శనివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో ఆ పార్టీ నాయకులు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ సభ్యుడి నుండి సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం కార్మికులు, కర్షకుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆదరి రమేష్, బాలరాజ్, రావుల తిరుపతి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేత



**నడికుడ ఆగస్టు 23 మేజర్ న్యూస్ సూర్య**

పరకాల నియోజకవర్గం నడికూడ మండలం రాయపర్తి, పులిగిల్ల వారికోల్ గ్రామాలకు చెందిన పలు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి అశోక్ గౌడ్, మాదారపు సదానందం భయ్యా తిరుపతి గార్ల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన లిబిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్ జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోగుల రాజిరెడ్డి,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సింగవేనా రవీందర్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి తిప్పరపు సుధీర్, మండల కార్యదర్శులు అల్లం వజ్రం, ఆకునూరి రమేష్ , మండల కోశాధికారి కోడెపాక కుమారస్వామి, మోతె మధు సుదన్ రెడ్డి, జాల ఇంద్రాసెనరెడ్డి, వెల్దండి శ్రీనివాస్, తలగంప సమ్మయ్య, నల్ల ప్రవీణ్, సల్పులా సురేష్, మాచబోయిన అశోక్, తాళ్లపల్లి హరికృష్ణ, జవ్వాజి రమేష్, మోత్కూరి శంకరయ్య, వంగ మల్లికార్జున్, అంకుస్, యర రఘు,బూత్ అధ్యక్షులు ముస్కె రాజు, డేంగు రఘు, రాచర్ల సమ్మయ్య, సాయి, వైద్యుల సమ్మిరెడ్డి, దూదిపాలా సుదర్శన్ రెడ్డి, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొసైటీ లలో యూరియా పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు



**కురవి ఆగస్ట్ 23,మేజర్ న్యూస్ (సూర్య):** కురవి మండల కేంద్రంలో కర్షక సేవ సహకార సంఘంలో రైతులకు యూరియా పంపిణీ ప్రక్రియ కార్యక్రమాన్ని శనివారం మండల ప్రత్యేక అధికారి మాడిశెట్టి నరసింహస్వామి,డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ఏడిఏ విజయచంద్ర, మండల వ్యవసాయ శాఖ అధికారి నరసింహరావు, లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలో రైతులకు ఇబ్బంది లేకుండా వచ్చిన యూరియా అందరికీ అందేలా ఏర్పాట్లు చేసి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చిన యూరియాను వెంట వెంటనే సూచనల ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. కురవి కర్షక సేవ సహకార సంఘం లో వచ్చిన (444) యూరియా బస్తాలు నేరడ గ్రామంలోని కేంద్రంలో (222) బస్తాల యూరియా పంపిణీ పూర్తి అయ్యిందని, ప్రభుత్వం నుండి వచ్చిన వెంట వెంటనే రైతులకు క్రమ పద్ధతిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించడం జరుగుతుందని నరసింహస్వామి తెలిపారు. కార్యక్రమం లో సంబంధిత వ్యవసాయ శాఖ సిబ్బంది లయ, రమ్య, దేవ, జయశ్రీ, రెడీయా విజేందర్, జితేందర్ పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి వృద్ధురాలు మృతి

**నర్సంపేట ఆగస్టు 23 మేజర్ (న్యూస్ )సూర్య**



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని అక్కలచెడ క ట్టయ్య పల్లి గ్రామానికి చె ందిన మంకు శశిరేఖ అను వృద్ధురాలు శనివారం ప్రమాదవశత్తు ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందింది. నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి మట్టి పోస్తుండగా ట్రాక్టర్ డబ్బకు, ఇంజన్‌కు మద్యలో వృద్ధురాలు నిలబడడం గమనించని డ్రైవర్ రివర్స్ తీస్తుండగా టైర్ కింద పడి మృతి చెందింది.

# ఎస్సై సాయిబాబాను మర్యాదపూర్వకంగా కలిసిన వివిధ పార్టీల నాయకులు




**వర్ధన్నపేట ఆగస్టు 23, మేజర్ న్యూస్ సూర్య.**

వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సాయిబాబా ను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎలికట్టే చిన్న రాజు లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

బిఆర్ఎస్ పార్టీ నాయకులు... వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సాయిబాబు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ.కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని.అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ.గోపాల్ రావు, మాజీ దేవస్థాన చైర్మన్ ఏరుగొండ వేణుగోపాలరావు, నల్లబెల్లి ఎంపీటీసీ దుగ్యాల జ్యోతి మాధవరావు, మాజీ సర్పంచ్ మాలోతు.స్వరూప వెంకన్న, వార్డు సభ్యులు పిట్టల రాజు, ముత్యాల సంజీవ, యాకయ్య, రాకేష్,లింగయ్య,దుప్పెల్లి.రమేష్, తదితరులు ఉన్నారు.

బిజెపి పార్టీ ఆధ్వర్యంలో....

వర్ధన్నపేట నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సాయిబాబాని బిజెపి వర్ధన్నపేట మండల శాఖ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించరు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు నాంపల్లి యాకయ్య, మాజీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీపురు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు సాంబయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కర్క సోమిరెడ్డి బూత్ అధ్యక్షులు వేల్పుల కార్తీక్ ప్రధాన కార్యదర్శిలు సురేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

